నవతెలంగాణ
మహబూబ్‌నగర్
శుక్రవారం | సెప్టెంబర్ 27. 2024 | www.navatelangana.com

50 కిలోల చెత్త సేకరణ

నవతెలంగాణ- జడ్చర్ల



స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక డా. బూర్గుల రామ కృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ -3 వాలంటీర్లు జడ్చర్ల సమీపంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మీనాంబరం లో ప్లాస్టిక్ చెత్త ఏత్తివేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. సుకన్య, వృక్షశాస్త్ర విభాగాధిపతి డా. నర్మద, ప్రోగ్రాం ఆఫీసర్ డా. బి. సదాశివయ్య ఆధ్వర్యంలో వాలంటీర్ లు పరుషవేదీశ్వర ఆలయ ప్రాంగణం, చుట్టుపక్కల ప్రదేశాలు, దుందుభి వాగు సమీపంలో చెత్త సేకరణ చేశారు. సుమారు 50 కిలోల చెత్తను సేకరించారు. వాలంటీర్ల శ్రమదానానికి ఆలయ పూజారి రంగాచారి, భక్తులు అభినం దించారు. అదే విధంగా వాలంటీర్ లు గంగాపురం లోని, గొల్లత్త గుడి మరియు చెన్నకేశవస్వామి గుడిలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేబట్టారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. సుకన్య మాట్లాడుతూ మన పరిసరాలలో విచక్షణా రహి తంగా చెత్తను వేయడం వల్ల స్వచ్ఛ భారత్ ను సాదించలేకపోతున్నామన్నారు. పరిసరాల పరిశుభ్రత ఏ ఒక్కరి కోసమో కాకుండా మనందరి కోసం చేపడు తున్న వాలంటీర్ లను అభినందించారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. నర్మద, అధ్యపకుకు సదాశివయ్య వాలంటీర్ లు రాహుల్, నవనీత్, సాయి కుమార్, రవీందర్,శివసాయి,శంకర్, మల్లేష్, సాయి,హరికృష్ణ, శివ పాల్గొన్నారు.

29న చిలుకూరు బాలాజీ శతకం ఆవిష్కరణ

నవ తెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ డైట్ కళాశాల విశ్రాంత ఉపన్యాసకులు, ప్రముఖ కవి డాక్టర్ గొట్టుముక్కుల నరసింహాశర్మ రచించిన 'చిలుకూరు బాలాజీ శతకం' ఆవిష్కరణ ఈనెల 29వ తేదీన జిల్లా కేంద్రంలోని భారత్ స్కౌట్స్, గైడ్స్ భవన్‌లో నిర్వహిస్తున్నట్టు ఆ సంస్థ అధ్యక్షురాలు రావూరి వనజ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సభాధ్యక్షులుగా జాతీయ కవి డాక్టర్ పొద్దుటూరి ఎల్లారెడ్డి వ్యవహరిస్తారని తెలిపారు. ముఖ్య అతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య మసన చెన్నప్ప, గ్రంథ ఆవిష్కర్తగా ప్రముఖ అధ్యాత్మిక వేత్త బ్రహ్మశ్రీ కాకునూరి సూర్య నారాయణమూర్తి, అతిథులుగా డాక్టర్ వెల్దండ సత్యనారాయణరావు, డాక్టర్ నలవోలు నరసింహారెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ తదితరులు హాజరవుతారని తెలిపారు.కార్యక్రమంలో జిల్లాలోని సాహితీవేత్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆమె కోరారు.

ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షుడుకి ఘన సన్మానం

నవతెలంగాణ-మహబూబ్‌నగర్

ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన సీనియర్ న్యాయవాది ఎస్ పీ వెంకటేష్ ను గురువారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ మీడియా సెల్ సీజే బెనహర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బెనహర్ మాట్లాడుతూ ఫుట్ బాల్6 క్రీడాకారుడైన ఎస్ పి .వెంకటేష్ ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఆయన హయాంలో ఉమ్మడి జిల్లాలో క్రీడా అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందన్నారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు చంద్రకుమార్ గౌడ్,నాయకులు ఫహీం,ఫక్రు, అంతయ్య, వెంకటలక్ష్మి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎంఈఓగా 'ఆనిశెట్టి సుధాకర్ '

నవతెలంగాణ - రాజపూర్

రాజాపూర్ మండలంలోని తిరుమలాపూర్ గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్నటువంటి అనిశెట్టి సుధాకర్ గురువారం మండల విద్యాధికారిగా పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం రాజాపూర్ ఎంపీడీవో ఆఫీస్‌లో ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అనిశెట్టి సుధాకర్‌కి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీ మచెంద్రనాథ్ ,కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీ. శ్రీనివాస్ రావు, మండల లోని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు బీసీటీఏ శివకుమార్, కృష్ణమోహన్,టీఎస్ యూటీఎఫ్‌నాగయ్య,టీపీయూఎస్‌ప్రవీణ్,టీజీయూఎస్‌రవి, బీసీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణుడు తదితరులు పాల్గోన్నారు.

హాస్టళ్లను తనిఖీ

నవతెలంగాణ- బాలానగర్

ప్రభుత్వ హాస్టల్లో అనేక సమస్యలు బహుజన నిర్మాణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసులు యాదవ్ గురువారం బాలానగర్ మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టళ్ల పరిశీలించారు.అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు చలికి వణుకుతున్నారని తెలిపారు. కూలిపోయే భవనంలో ఎలా ఉంటున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ మొత్తం అధిక వర్షంతో జాలుపట్టి అనేక ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఆయనకు వివరించారు. వసతి గృహం పైన విద్యార్థుల పైన జిల్లా కలెక్టరును కలవనున్నట్టు తెలిపారు. తమ సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు సహాయ శక్తులకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట ప్రమోద్. రవికుమార్. పలువురు ఉన్నారు.

వెంకటేష్ కుటుంబ సభ్యులకు పరమార్శ

నవతెలంగాణ -రాజాపూర్



రాజాపూర్ మండలంలోని చోక్కంపెట్ గ్రామానికి చెందిన బత్తుల వెంకటేష్ రోడ్డు ప్రమాదంలో మరణించారు.ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. వెంకటేష్ స్వగృహాని చేరుకొని కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో యువసేన నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


వాహనాల తనిఖీ

నవతెలంగాణ- బాలానగర్

వాహనదారులు ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఋణం చెల్లించకుండా దర్జాగా తిరుగుతుండటంతో గురువారం నుంచి జిల్లా ఎస్పీ జానకి ఆదేశాల అనుసారం వాహనదారులు చాలాన్ రూపం అతివేగం. అధిక బరువు. త్రిబుల్ ఐటీ ముగ్గురు ఎక్కించుకొని పోవటం తిరుగుతున్న వారిని చర్యలు తీసుకుంటున్నామని ఎస్సై తిరుపాల తెలిపారు. అందుకు వాహనాదారులు చాలాన్ల కట్టేంతవరకు తన సిబ్బందితో సంతబజారులో అన్ని వాహనాలను తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

పెన్షన్ కోసం ఎదురుచూపులు

నవతెలంగాణ- బాలానగర్



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై అప్పటి నుంచి వృద్ధులకు, వికలాంగులకు. వితంతువులకు పెన్షన్ సక్ర మంగా పోవటంతో పెన్షన్ దారులు పోస్ట్ ఆఫీస్‌ల ఎదుట గంటల తరబడి చూస్తున్నారు. గడుస్తున్నప్పటికీ పెన్షన్ రాకపోవడంతో పెన్షన్ దారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గతంలో పెన్షన్ దారులకు ఐదో తేదీ వరకు పెన్షన్ ఇచ్చేవారు.కాంగ్రెస్ ప్రభుత్వం అయామ్ లోకి వచ్చినప్పటినుంచి పెన్షన్ సక్రమంగా రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నట్లు పెన్షన్ దారులు తెలిపారు.గురువారం ఆయా గ్రామాల పోస్ట్ ఆఫీస్ ల ఎదుట పెన్షన్ దారులు పడిగాపులు కాస్తున్నారు.

నిరుపేద కుటుంబానికి అండగా... టాస్క్ సీఓ

- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రతినిధి



బండోనిపల్లి గ్రామానికి చెందినబి ఏకుల అర్జున్ కుటుంబానికి జీవనోపాధి కల్పనకై రూ.43,000/- ఆర్థిక సహాయం.నిరుపేదలకు అండగా ఎల్లప్పుడూ ఐక్యత ఫౌండేషన్ సేవలు ఉంటాయని తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ - చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, బిఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. వెల్దండ మండలం బండోనిపల్లి గ్రామానికి చెందిన ఏకుల అర్జున్ తండ్రి మల్లయ్య కుటుంబం గత కొంత కాలంగా ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడు తున్న విషయం తెలుసుకున్న రాఘవేందర్ రెడ్డి వెంటనే స్పందించి ఆ కుటుం బానికి అండగా ఉంటు వారికి జీవనోపాధి కల్పనకోసం తక్షణ సహాయంగా ఐక్యత ఫౌండేషన్ ద్వారా రూ.43 వేలు వారి కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో..ఐక్యత ఫౌండేషన్ సభ్యులు బండోని పల్లి గ్రామస్తులు రవి,ఉపేందర్,నరేష్ పాల్గొన్నారు.

భవిష్యత్తులో వరదలు రాకుండా చర్యలు తీసుకోవాలి

- లోతట్టు కాలనీలను ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ -మహబూబ్ నగర్



భవిష్యత్తు లో వరదలు రాకుండా అన్ని రకాలుగా చర్యలు తీసుకోవాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంతలైన రామయ్య భౌలి కొత్తచెరువు ప్రాంతాలను ఆకస్మికంగా గురువారం తనిఖీ చేశారు.ట్యాంక్ బండ్ ప్రాంతాన్ని ,అలుగు పారుతున్న ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అలుగు పారే నీరు సాఫీగా కిందికి పోయే విధంగా తగుచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఇరిగేషన్ డిఇ మనోహర్, పబ్లిక్ హెల్త్ ఎఇ విజయ భాస్కర్ రెడ్డి , కౌన్సిలర్లు రాషెద్, ఖాజా పాషా, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, బుద్దారం సుధాకర్ రెడ్డి, అజ్మత్ అలి, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ స్ఫూర్తి ప్రదాత

- ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి
- చాకలి ఐలమ్మకు నివాళ్లు



రాజాపూర్‌లో ..





మహబూబ్‌నగర్‌లో..

నవతెలంగాణ-మహబూబ్‌నగర్

చాకలి ఐలమ్మ వీర గాధలు విన్న నేటి తరానికి ఒక స్ఫూర్తి ప్రదాత అని ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకొని గురువారం ఆయన జిల్లా కలెక్టర్ విజ యేందిర బోయితో కలిసి నిర్వహించారు.అదేవిధంగా పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచానికి తెలంగాణ తెగువను, పోరాట పటిమను పరిచయం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మ చూపిన బాటలో నడు స్తూ తెలంగాణ మహిళలను శక్తి మంతులుగా చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం కృతనిశ్చయంతో ఉందన్నారు.మహిళల గౌరవాన్ని పెంచేందుకు మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం చారిత్రక నిర్ణయమని తెలిపారు. అనంతరం రజక పోరాట సమితి ఆధ్వర్యంలో అన్నదానం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా రైల్వే స్టేషన్ చౌరస్తా లో అన్నదానం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోని మహిళ విశ్వవిద్యాలయానికి చాకలిఐలమ్మ పేరు పెట్టి ఆమె వీరగాథను నేటితరం ప్రజలకు వివరించే బాధ్యత తీసుకున్నదని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ ఓబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిని ఇందిర, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్లు తిరుమల వెంకటేష్, ఖాజా పాషా, జిల్లా రజక సంఘం అధ్యక్షుడు దుర్గేష్,మార్కెట్ కమిటీ చైర్మన్ అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, పార్టీ జిల్లా కార్యదర్శి సిరాజ్ కాద్రి, చంద్రశేఖర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



బాలానగర్‌లో..

బాలానగర్ : తెలంగాణ పోరాట యోధురాలు సాకలి ఐలమ్మ జయంతిని గురువారం బాలానగర్ మండల కేంద్ర ంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో మండల రజక సంఘం అధ్యక్షుడు, మాజీ అధ్యక్షుడు యాదయ్య, రవి కుమార్,భాస్కర్,సత్యనారాయణ,రామయ్య.రాములు, పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ : వీకేర్‌ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతిని నిర్వహించారు. ముందుగా ఆ వీరవనితకు చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, వికేర్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు పులిజాల రవికిరణ్, సహాయ కార్యదర్శి ఎండి రియాజుద్దీన్, సుంకన్న శేఖర్ పాల్గొన్నారు.

జిల్లా జనరల్ దావఖానాలో : భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సభను జిల్లా ఆస్పత్రిలో నిర్వహించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్ చాకలి ఐలమ్మ ఫోటోకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.కార్యక్రమంలో పీడియాట్రిక్ హెచ్ఓడీ డాక్టర్ సురేష్, జనరల్ సర్జరీ హెచ్ఓడీ డాక్టర్ సునీల్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీకాంత్,అసిస్టెంట్ డైరెక్టర్ సయ్యద్, శానిటేషన్ సూపర్వైజర్ వెంకటేష్ ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య, రజక సంఘం మండల అధ్యక్షులు దండు శంకర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు విస్లావత్ శ్రీనివాస్ నాయక్ ,పోలేపల్లి యాదయ్య, రమేష్ రెడ్డి, పాల్గొన్నారు.

వీరనారి ఐలమ్మ వారసులు కమ్యూనిస్టులే



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

తెలంగాణలో భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ పోరాటంలో వీరనారి ఐలమ్మ వారసులు కమ్యూనిస్టులే అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు, సీనియర్ నాయకులు సభ్యుల కిల్లే గోపాల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి అన్నారు. గురువారం సీపీఐ(ఎం) జిల్లా కార్యాల యంలో వీరనారి చిట్యాల ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా వీరనారి ఐలమ్మ, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు కడియాల మోహన్, బి చంద్రకాంత్ ,వి పద్మ,జగన్, దిప్లానాయక్, లక్ష్మయ్య ,రమేష్, భరత్, ఈశ్వర్, పాల్గొన్నారు

లక్ష మంది రైతులతో ఉదండాపూర్‌కు కదలివస్తా..

- బీఆర్ఎస్ నేతలు పనులు ఎలా అడ్డుకుంటారో చూస్తా
- కుట్రలు మానుకోకపోతే బీఆర్ఎస్ నేతలకు బుద్ధి చెప్తా
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హెచ్చరిక



నవతెలంగాణ- జడ్చర్ల / మిడ్జిల్

తన హయాంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయితే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్న కారణంగా బీఆర్ఎస్ నేతలు పాలమూరు ప్రాజుక్టులో భాగమైన ఉదండాపూర్ రిజర్వాయర్ పనులు జరగకుండా అడ్డుకొనే ప్రయత్నం చేస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు తమ కుటిల ప్రయత్నాలను మానుకోకపోతే లక్ష మంది రైతులతో కలిసివచ్చి బీఆర్ఎస్ నేతలకు బుద్ధి చెప్తామని ఆయన హెచ్చరించారు.జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్,జడ్చర్ల మండాలల్లో గురువారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బూట్లలను పంపిణీ చేశారు.సందర్భంగా కంచన్ పల్లిలో సభలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తన పదేళ్ల పాలనలో రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా బలహీనపర్చిందని చెప్పారు. ఈ పరిస్థితుల్లోనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పనులను ముందుగా కర్వెన వరకు పూర్తి చేసి, ఆ తర్వాత రెండేళ్లకు ఉదండాపూర్ పనులు చేపట్టాలని ఆలోచిస్తున్న తరుణంలో ఉదండాపూర్ రిజర్వాయర్ పనులు పూర్తయితేనే తన జడ్చర్ల నియోజక వర్గంలోని బాలానగర్, రాజాపూర్, నవాబ్ పేట మండలాలతో పాటుగా రంగారెడ్డి జిల్లా పరిధిలోని లక్ష్మీదేవిపల్లి వరకూ 9 లక్షల ఎకరాలకు నీళ్లు అందుతాయన్నారు. అందుకే ఉదండాపూర్ పనులను వెంటనే మొదలుపెట్టాలని తాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరానని చెప్పారు. తాను కోరిన ప్రకారంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉదండాపూర్ నిర్వాసితులకు తొలి విడతగా రూ.45 కోట్లు విడుదల చేయడంతో ఉదండాపూర్ రిజర్వాయర్ పనుల్లో కదలిక వచ్చిందన్నారు. అలాగే ప్రతి రెండు నెలలకు ఒకసారి ప్రాజెక్టు పనులను సమీక్షించడంతో పాటుగా నిర్వాసితులకు ఆర్అండ్ ఆర్ కింద ఇవ్వాల్సిన నిధులను కూడా విడుదల చేస్తామని మంత్రులు హామీనిచ్చారని ప్రస్తావించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన నాయకులందరూ ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలంటూ తనకు బాసటగా నిలబడ్డారని తెలిపారు. అయితే తన హయాంలో ఉదండాపూర్ రిజర్వాయర్ పనులు పూర్తయితే తనకు, కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు వస్తుందని, ఆ తర్వాత బీఆర్ఎస్ పార్టీని ప్రజలు పట్టించుకోరనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ నేతలు ప్రజల్లో లేనిపోని అపోహలు సృష్టించి, వారికి మాయమాటలు చెప్పి రెచ్చగొట్టి రిజర్వాయర్ పనులను అడ్డుకొనేందకు ప్రయత్నిస్తున్నారని అనిరుధ్ ఆరోపించారు.ఈ ప్రయత్నాలను బీఆర్ఎస్ నేతలు మానుకోకపోతే తాము చూస్తూ ఊరుకొనేది లేదని ఆయన హెచ్చరించారు. పాలమూరు ప్రాజుక్టుకు గుండె వంటి ఉదండాపూర్ రిజర్వాయర్ పనులు పూర్తయితేనే బాలానగర్, రాజాపూర్, నవాబుపేట మండలాలతో పాటుగా రంగారెడ్డి జిల్లా పరిధిలోని లక్ష్మీదేవి పల్లి వరకూ ఉన్న మండలాలు గ్రామాలకు తాగు, సాగు నీళ్ల అందుతాయని గుర్తు చేశారు.ఉదండాపూర్ రిజర్వాయర్ పనులను అడ్డుకొనే ప్రయత్నాలను బీఆర్ఎస్ నేతలు మానుకోకపోతే జడ్చర్ల నియోజక వర్గంలోని మండలాలతో పాటుగా లక్ష్మీదేవి పల్లి వరకూ ఉన్న గ్రామాల నుంచి లక్ష మంది రైతులను ఉదండాపూర్ రిజర్వాయర్ వద్దకు తీసుకొచ్చి బీఆర్ఎస్ నేతలు రిజర్వాయర్ పనులను ఎలా ఆపుతారో చూస్తానని సవాల్ విసిరారు. కార్యక్ర మంలో ఎమ్మార్వో యువి రాజు, ఎంపీడీఓ గీతాం జలి, ఎంఇఓ సుధాకర్ కాంగ్రెస్ నాయకులు అల్వాల్ రెడ్డి,రబ్బానీ, సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి,సాయిలు, వెంకటయ్య , మాజీ ఎంపీటీసీ లు గౌస్ , నర్సింహా, రాజారెడ్డి, విజయ్, మల్లికార్జున్ రెడ్డి, మాజీ సర్పంచ్ పాండు, బాబ, విజయ, రవీందర్ రెడ్డి, శ్రీధర్,శివ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మా కొద్దు ఏకీకృత పెన్షన్

సీపీఎస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్

నవతెలంగాణ -మహబూబ్ నగర్

ప్రభుత్వాలు తీసుకువచ్చిన ఏకీకృత పెన్షన్ విధానం మాకొద్దని సీపీఎస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల్ శ్రీకాంత్ అన్నారు. గురువారం నేషనల్ మూమెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్స్ స్కీం పిలుపుమేరకు సీపీఎస్ యూనియన్ జిల్లావ్యాప్తంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేశారు. జిల్లా కేంద్రంలో జరిగిన నిరసన ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇటీవల కేంద్రం ప్రకటించిన ఏకీకృత పెన్షన్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టామన్నారు.కేంద్రం క్యాబినెట్ ఆగస్టు 24న ప్రకటించిన ఏకీకృత పెన్షన్ విధానం దేశవ్యాప్తంగా ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయులని తీవ్ర ఆగ్రహానికి గురి చేసిందన్నారు. ఈ యూపీఎస్ విధానం కేవలం షేర్ మార్కెట్‌కు మరింత సొమ్మును తరలించడానికి వచ్చింది తప్ప ఉద్యోగి కుటుంబానికి ఎలాంటి సామాజిక భద్రతను చేకూర్చలేదని తెలిపారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెన్షన్ సంస్కరణలో కూడా 99,77,165 మంది ఉద్యోగుల నుండి వసూలు చేసిన 10,53,850 కోట్ల రూపాయల పెన్షన్ నిధులను కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్లనున్నాయని ఆరోపించారు.అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త మున్నూరు చంద్రకాంత్, కోశాధికారి రాఘవేంద్ర,వెంకటయ్య గౌడ్,గోవర్ధన చారి,గోవర్ధన్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఎస్‌వీఎస్‌లో ముగిసిన హెల్త్ ఎగ్జిబిషన్



మహబూబ్‌నగర్:అత్యాధు నిక వైద్య సదుపాయాలు అందు బాటులో ప్రజలు తనకు వచ్చిన రోగానికి మీ దగ్గర వైద్య సదు పాయాలు ఉన్నాయా అన్న ప్రశ్న ప్రజల నుండే రావాలని ఎస్వీఎస్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కేజేరెడ్డిఅన్నారు. గురువారం వారం రోజులపాటు నిర్వహించిన హెల్త్ ఎగ్జిబిషన్ 2024 ముగింపు సందర్భంగా ఆయన పత్రిక విలేకరులతో మాట్లాడారు. ఎస్వీఎస్ ఆస్పత్రి ఏర్పాట్లు చేసి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చదువుకుంటున్న విద్యార్థులకు వైద్య రంగంలో రాణించాలని ఉద్దేశం, తెలుసుకోవాలన్న లక్ష్యంతో ఈ ఎగ్జిబిషన్ నిర్వహించినట్లు వారు తెలిపారు. 25 డిపార్ట్మెంట్లు మానవ శరీర పని విధానాలు ఎలా ఉన్నాయో తెలిపే ప్రదర్శన ఏర్పాటు చేయగా 72,000 మంది విద్యార్థులు ప్రత్యక్షంగా తిలకించినట్లు వారు వెల్లడించారు. ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థుల నుండి డిగ్రీ వరకు చదివే విద్యార్థులు ఈ వైద్య విధాన ల గురించి తెలపడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ ప్రదర్శనలు రెండువేల రకాల మానవ విడిభాగాలు ఉంచామని ప్రతి విద్యార్థి ప్రతి, మనిషి తన శరీరంలో అవయాల పని విధానం గురించి ఎలా పనిచేస్తాయో తెలుసుకున్నారని తెలిపారు. ముఖ్యంగా ప్రజలు తన శరీరంలో ఫిజియోథెరపీ, మెడికల్, క్లినికల్ విభాగాలు పనిచేసే విధానం రోగాలకు సమితి విషయాలు తెలుసుకొని డాక్టర్ని అడిగే రోజులు రావాలన్నారు. ఈ ఆస్పత్రి 1998లో ప్రారంభించి ఇప్పటివరకు మంచి ఉత్తమ డాక్టర్లను అందించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించినట్లు వారు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ వైద్య అధికారులు ఈ ప్రదర్శన తిలకించి అభినం దించినందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు .ఈ విలేకరుల సమావేశంలో డాక్టర్ రామ్‌రెడ్డి ప్రిన్సిపల్ డాక్టర్‌జోషి ఇతర డాక్టర్లు పాల్గొన్నారు.

వట్టెం పంప్ హౌజ్ లో నీటి తోడివేత పూర్తి

- అదనపు కరెంట్ పనులకోసం 62 కోట్లు మంజూరు
- ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వట్టెం రిజర్వాయర్ లో నీటి తోడివేత పూర్తయిందని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన వట్టెం పంపు హౌజ్ ను పరిశీలించారు ఈ సందర్భంగా ఈఈ పార్థసారథి, ఇతర అధికారులతో మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...వరద జలాలు రావడం వల్ల రెండు వారాల క్రితం వట్టెం పంప్ హౌస్ మునిగిపోయింది అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి , రాష్ట్ర మంత్రుల సహకారంతో ఇంజనీర్లు వేగంగా చర్యలు తీసుకోవడం వల్ల కొద్ది రోజుల్లోనే పంప్ హౌస్ లో 30ఫీట్లకుపైగా నీటిని తొలగించడం జరిగిందన్నారు. ప్రస్తుతం పంప్ హౌస్ లో మోటార్లను, ఇతర పరికరాలను శుభ్రం చేయించే పనులు జరుగుతున్నాయి అన్నారు. ఈ పనులు వచ్చే 15 రోజుల్లో పూర్తవుతాయని, అప్పటివరకు మోటార్లు డ్రై,వెట్‌రన్ కు సిద్ధంగా ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.పంప్ హౌజ్ రన్నింగ్ కు కావాల్సిన విద్యుత్ కోసం సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో రూ. 62 కోట్లు మంజూరు అయ్యవన్నారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో ప్రతి సెంటు, కుంటకు సాగునీరు అందించేలా సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో చర్యలు తీసుకుంటానన్నారు.

వయోవృద్ధుల క్లినిక్ ప్రారంభం

నవతెలంగాణ-మహబూబ్ నగర్



ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో గురువారం వయో వృద్ధుల క్లినిక్‌ను ఎమ్మెల్యే యేన్నం శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్ శివేంద్రప్రతాప్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ క్లినిక్ వారంలో బుధ, గురు రోజులలో వయో వృద్ధులకు వైద్య పరమైన సల హాలు సూచనాలతో పాటు వైద్య చికి త్సాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. జిల్లాలోని వయో వృద్ధు లందరూఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్ర మంలో ప్రభుత్వాస్పత్రి సూపర్‌డెంట్. డాక్టర్ సంపత్ కుమార్ సింగ్, హాస్పి టల్ హెచ్‌డిఎస్ సభ్యులు రాఘవేందర్,సాదతుల్లా,డాక్టర్ సునీల్ కుమార్, ఆర్ఎంఓ.జారినబాన,.శిరీష, నర్సింగ్ సూపరింటెండెంట్ అల్బీనా కరుణ, సునీత తదితరులుపాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : ఎంపీ డీకే అరుణ

నవతెలంగాణ- మిడ్జిల్

కస్తూర్బా పాఠశాలలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పదవ తరగతిలో వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని పాలమూరు ఎంపీ డీకేఅరుణ విద్యార్థులకు సూచించారు. గురువారం మండలంలో కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను ఆకస్మికతనికి నిర్వహించారు.అనంతరం మండల కేంద్రంలోని ఎంపీఎస్ ఫంక్షన్లో జడ్చర్ల రూరల్, జడ్చర్ల టౌన్ ,ఊరుకొండ ,మిడ్జిల్ మండలాల భూత్ అధ్యక్ష ఆ పై స్థాయి నాయకుల సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాట్లాడారు. చాకలి అయిలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ 2వేలు ఉన్న పింఛన్ మహిళలకు 4000 ఇస్తామని, 3వేల ఉన్న వికలాంగులకు 6వేలు మహిళలకు ప్రతినెల ఖర్చులకు 2500 ఇస్తామని, రైతుబంధును 5000 చేస్తానని, చదువుకున్న విద్యార్థినిలకు స్కూటీలు ఇస్తామని హామీలు ఇచ్చారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ వాటిని మైమరిపించడానికి రోజుకొక పథకాన్ని మల్ల తెరమీద తెస్తూ ప్రజలను మభ్యపెడుతుందన్నారు. సమావేశంలో పాలమూరు జిల్లా బీజేపీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి , కిసాన్ మార్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంబి బాలక్రిష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు కిరణ్ కుమార్ రెడ్డి, రాజేశ్వర్ ,పార్లమెంట్ ఫుల్ టైమర్ బుడ్డన్న సాహితీ, పల్లె తిరుపతి ,ఎం కృష్ణయ్య, అసెంబ్లీ కన్వీనర్ నర్సింలు, ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి, రవి గౌడు, రమేష్, నాగరాజు, అంజనేయులు ,నరేందర్ రవి గౌడ్ ,లక్ష్మారెడ్డి, కృష్ణాబాయి, సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఫ్రెషర్స్‌డే ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమాని కి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధి కారి అంజయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఇటీవల వరద బాధితుల సహా యార్థం చేపట్టిన విరాళాల సేకరణలో ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ స్థానంలో ఉందన్నారు. కళాశాల విద్యార్థులు అత్యధికంగా రూ.36,590లను సేకరించి అందజేయడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాగ్యవర్ధన్ రెడ్డి, అధ్యాపకులు విశ్వేశ్వర, రాఘవేంద్రరావు, సునీల్‌కుమార్‌రెడ్డి, శ్వేత, పావని, వీణ, లలితా, చైతన్య రిటైర్డ్ ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కు పంపిణీ



నవతెలంగాణ-వీపనగండ్ల

మండల పరిధిలోని గోవర్ధన గిరి గ్రామానికి చెందిన లబ్ధిదారు లురాలు బొల్లి ఈశ్వరమ్మకు మంజురైన కళ్యాణలక్ష్మి చెక్కును గురువారం తాసిల్దార్ వరలక్ష్మి అందజేశారు. తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు సూర్యవంశం తదితరులు పాల్గొన్నారు.

వెళ్లేదెలా..?



- ఆదర్శ పాఠశాల గేటు ఎదుట మోకాళ్ల లోతు నీరు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు
- సర్వీస్ రోడ్డు లేక ప్రమాదాలు
- పట్టించుకొని పాలకులు, అధికారులు
- ఆందోళనలో విద్యార్థుల తల్లి దండ్రులు

పాఠశాల గేటు వద్ద నిలిచిన నీరు

నవతెలంగాణ -పెబ్బేరు

వర్షం కురిసిందంటే పాఠశాల ప్రాంగణంలో మోకాళ్ల లోతు నీరు.. లోపలికి వెళ్లాలన్నా.. బయటకు రావాలన్నా నానా ఇబ్బందులు పడుతున్నామని.. పెబ్బేరు ఆదర్శ పాఠశాల విద్యార్థులు వాపోతున్నారు.

పెబ్బేరు పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో 44వ జాతీయ రహదారిపై ఉన్న తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో మొత్తం 700 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ప్రతి ఏడాది వర్షా కాలంలో పాఠశాల ప్రాంగణంలో వర్షపు నీరు నిండి ప్రధాన ద్వారం వరకు మోకాళ్ల లోతు నీరు ఆగి ఉండటంతో పాఠశాల లోపలికి వెళ్లాలంటే నానా పాట్లు పడుతున్నామన్నారు. పాఠశాల వెనుక భాగంలో ఉన్న చిన్న గేటు ద్వారా ఇబ్బందికరంగా రాక పోకలు సాగిస్తున్నామంటున్నారు. కొందరు విద్యార్థినులు సైకిళ్లపై పాఠశాలకు వస్తుండడంతో చిన్న గేటు ద్వారా సైకిళ్లు వెళ్ల లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. పాఠశాల ఆవరణలో వర్షం నీరు నిలవడంతో ఆటలకు కూడా నోచుకోలేక పోతున్నామంటున్నారు. ప్రతి ఏడాది వర్షా కాలంలో ఇబ్బందులు తప్పడం లేదని వాపోతున్నారు. పాఠశాలకు ఏదైన కార్యక్రమానికి వచ్చే అధికారులు, ప్రజాప్రతి నిధులకు సమస్యను విన్నవిస్తే పరిష్కరిస్తామంటారే తప్పా అనంతరం పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అలాగే పాఠశాల పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉండడంతో జాతీయ రహదారిపై రాకపోకలు సాగిస్తుండడంతో విద్యార్థులు ప్రమాదాల భారిన పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సర్వీస్ రోడ్డు సౌకర్యం ఉంటే విద్యార్థులకు ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉండదన్నారు. ఇప్పటికైనా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే స్పందించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, మండల ప్రజలు కోరుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం



విద్యార్థుల సమస్యలపై ప్రిన్సి పాల్ టీ.నరేష్‌కు మార్‌ను వివరణ కోరగా భారీ వర్షాల వల్ల ప్రధాన ద్వారం వద్ద పాఠశాల మైదానంలో మోకాళ్ల లోతు నీరు చేరుతు న్నాయి. దీంతో రాక పోకలకు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నాం. అలాగే సర్వీస్ రోడ్డు లేకపోవడం తో విద్యార్థులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ సమ స్యలను ఉన్న తాధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్తాం.

- టీ.నరేష్ కుమార్, ప్రిన్సిపాల్

సర్వీస్ రోడ్డు లేక ప్రమాదాలు



జాతీయ రహదారిపై ఆదర్శ పాఠశాల ఉండటం వల్ల సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయకపోవడంతో పాఠశాలకు విద్యార్థులు వెళ్లాలంటే రాంగ్ రూట్‌లో వెళ్లాల్సి వస్తుం డడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.ఇటీవల విద్యార్థులతో వస్తున్న ఆటో బోల్తాపడడంతో మా కుమా రుడికి తీవ్ర గాయాలయ్యాయి. పాలకులు స్పందించి సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలి. ఆదర్శ పాఠశాలతో పాటు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం, మహిళా పాలిటెక్నిక్ కళాశాలకు వెళ్లేందుకు కూడా సర్వీస్ రోడ్డు లేకపోవడంతో విద్యార్థినులు, పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

-కుమ్మరి రాజు, పేరెంట్



పాఠశాల మైదానం ఇలా..

క్రీడలకు ఇబ్బందిగా ఉంది



వర్షా కాలంలో పాఠశాల ప్రాంగణంలో వర్షపు నీరు చేరడం వల్ల విద్యార్థులకు క్రీడలు ఆడిం చేందుకు ఇబ్బందిగా ఉంది. పాఠశాల మైదానం సువిశాలంగా ఉన్న వర్షపు నీరు వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు.

- కమలాకర్, వ్యాయామ ఉపాధ్యాయుడు

వీపనగండ్ల ఎస్సై రాణి ఆదర్శం

- కూతురుని అంగన్‌వాడీ కేంద్రం, కుమారుడుని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన ఎస్సై దంపతులు



అభిజ్ఞను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పిస్తున్న రాణీ తిరుమలేష్ దంపతులు

నవతెలంగాణ-వీపనగండ్ల

వీపనగండ్ల మండలంలో ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్సై రాణి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఎస్సై రాణి గురువారం భర్త తిరుమలేష్‌తో కలిసి కూతురు అభిజ్ఞను పోలీస్ స్టేషన్ సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రంలో, కుమారుడు విరాట్ నందన్‌ను ఎంఆర్సీ కార్యాలయం సమీపంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తాను ప్రభుత్వ పాఠశాలలోనే చదివానని ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య అందుతుందన్నారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో బోధించడం జరుగుతుందన్నారు. దీంతో చిన్నారులు ఒత్తిడికి గురికాకుండా అహ్లాదకరమైన వాతావరణంలో పెరుగుతారన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఎస్సైని స్ఫూర్తిగా తీసుకొని మండలంలోని ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు కూడా తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లక్ష్మీ నారాయణమ్మ, అంగన్వాడీటీచర్ కమల, ఆయా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి మహాగర్జనను జయప్రదం చేయాలి



పోస్టర్లు విడుదల చేస్తున్న ఎస్ఎఫ్ నాయకులు

నవతెలంగాణ- పెబ్బేరు

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం హైదరాబాద్‌లో చేపట్టనున్న విద్యార్థి మహాగర్జనను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, ఆంజనేయులు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో చలో హైదరాబాద్ మహాగర్జన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న రూ.8,245 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్మెంట్ విడుదల చేసి, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రభుత్వ పాఠశాలల మూసివేతను ఆపి, శిథిలావస్థలో ఉన్న పాఠశాలల మరమ్మతులు చేయించాలని, డిగ్రీ కళాశాలలో అధ్యాపక పోస్టులను భర్తీ చేసి, రాష్ట్రంలో నూతన విద్యావిధానాన్ని నిలిపి వేయాలని, ఇంటర్మీడియట్ రద్దు ఆలోచనను విరమించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు శివకోటి, వెంకటేష్, మహేష్, సందీప్, శివ తదితరులు పాల్గొన్నారు.

చెరుకుకు గిట్టుబాటు ధర ఇవ్వాలి



నవతెలంగాణ-ఆత్మకూర్

అమరచింత మండల పరిధిలోని చంద్రగడ్ గ్రామంలో గురువారం కృష్ణవేణి చెరుకు రైతుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య వక్తలుగా కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కే.రాజన్న, జిల్లా కమిటీ సభ్యులు పి.రవి, జి.సుధాకర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ గత 4 సంవత్సరాలుగా కృష్ణవేణి యాజమాన్యం చెరుకుదర పెంచనందున టన్నుకు 3,340 రూపాయలు ఇవ్వడం వల్ల ఎరువుల పురుగు మందులు, కోతల ధరలు విపరీతంగా పెరిగినందున చెరుకు రైతులకు నష్టం వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. చెరుకు పంటలో నష్టం వస్తుండడతో రైతులు వరి, పత్తి, కంది, మిర్చి , మినుము, ఆయిల్ పాం పంటల వైపు వెళుతున్నారన్నారు. యాజమాన్యానికి ధర పెంచమని కృష్ణవేణి చెరుకు రైతు సంఘం యజమాన్యాన్ని పలుమార్లు అడిగినా ధర పెంచలేదన్నారు. కృష్ణవేణి యాజమాన్యం, అధికారులు ఇప్పటికైనా 2024, 2025 సీజనుకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సూరునల్ల రెడ్డి, ఉపాధ్యక్షులుగా బి.శివారెడ్డి, జి.సత్యరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్ , కోశాధికారిగా పల్లె సత్యారెడ్డి సహాయ కార్యదర్శిలుగా బి చంద్రుడు కర్ర సుదర్శన్, సలహాదారులుగా ఎం.అశోక్, హెచ్.శంకర్, హెచ్ భీమన్న, కమిటీ సభ్యులుగా టీ.రాయుడు, బి.జనార్ధన్, రామ్‌రెడ్డి, జయ రాములు, సూర్ ఆంజనేయులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగడ్ గ్రామ కృష్ణవేణి చెరుకు రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ,సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి సహకరించండి

- మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి సహకరించాలని మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్ కోరారు. గురువారం ఆయన మండల పరిషత్ కార్యాలయ అధికారులను కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయంలో వచ్చేనెల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కావున ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ విరాళాలు అందజేసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత, మాజీ ఎంపీపీ శ్రీరామ్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ రామకృష్ణ ,జిన్నారం శ్రీనివాసులు, దివాకర్, కూరగాయల రఘు, మహిముద్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీరనారి ఐలమ్మ జయంతి వేడుకలు



మదనాపురంలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు

నవతెలంగాణ-పెబ్బేరు

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోదురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలు గురువారం పెబ్బేరు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, రజక సంఘం, ఉద్యోగ , కార్మిక, కర్షక, బహుజన సంఘాల నాయకులు పాల్గొన్ని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నపర్తి జిల్లా రజక ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సి.కృష్ణయ్య, నవీన్ కుమార్, మధు తదితరులు మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ చేసిన పోరాటా లు, త్యాగాలకు గుర్తుగా హైదరాబాదులోని కోటి మహిళా యూనివర్సిటీపేరు చిట్యాల ఐలమ్మ యూనివర్సిటీగా మార్చడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డికి, ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. వనపర్తి జిల్లాలో వెనుకబడిన రజకు లను గుర్తించి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి ప్రణాళికలు రూపొందించి చేయూత అందించాలని కోరారు. రజక భవన నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని, రజకులను ఎస్సీ జాబితా కలపాలని ప్రభుత్వాన్ని కోరారు. దేశంలో 18 రాష్ట్రాల్లో ఎస్సీ జాబితాలో ఉన్నారని, మిగతా రాష్ట్రాలు కూడా అమలు చేయడానికి కృషి చేయాలని కోరారు.



పెబ్బేరులో నివాళులర్పిస్తున్న నాయకులు

మదనాపురం మండలంలో..

మదనాపురం: తెలంగాణ ప్రజల తెగువ, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పుకణిక చాకలి ఐలమ్మ అని తహసీల్దార్ అబ్రహం లింకన్ అన్నారు. మదనా పురం మండల కేంద్రం గ్రంథాలయ ఆవరణలో గురువారం ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి తాహసీల్దార్ హాజరై ఐల మ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈనంతరం ఆయన మాట్లాడుతూ భూమి, భుక్తి కోసం ఐలమ్మ చూపిన తెగువ ప్రతి ఆ డ బిడ్డకు స్ఫూర్తి కావాలన్నారు. కార్యక్రమంలో మం డల ప్రత్యేకాధికారి మల్లిఖార్జున్, ఎంపీడీఓ ప్రసన్న కుమారి, ఆర్ఐ రాజేశ్వరి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గజ్జల నాగన్న, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెంకట్ నారాయణ, పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు డీలర్ వెంకట్రాములు, నరసింహులు, చికెన్ రాములు, శ్రీనివాసులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకోండి

- అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్

నవతెలంగాణ-వనపర్తి రూరల్

ఆత్మకూర్ కోర్టులో శనివారం నిర్వహించనున్న జాతీయ లోక్‌అదాలత్‌లో కక్షిదారులు కేసులను పరిష్కరించుకోవాలని అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ ఒక ప్రకటనలో తెలిపారు. లోక్ అదాలత్‌లో కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉంటుంది కావున కక్షిదారులు కోర్టు చుట్టూ తిరగకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ప్రతి కోర్టు ఆఫీసర్స్, కోర్టు కానిస్టేబుల్ రాజీ పడే అవకాశం ఉన్న కేసుల లిస్టు తయారుచేసుకొని ఇరు వర్గాలతో మాట్లాడించి రాజీమార్గంతో తమ కేసులను పరిష్కరించుకునే దిశగా ప్రయత్నం చేయాలని పేర్కొన్నారు.

ఎస్పీ తండ్రి దశదినకర్మకు హాజరైన ఏఆర్ ఏఎస్పీ



నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తండ్రి నిరంజనాచారి దశదినకర్మ గురువారం కరీంనగర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఆర్ అడిషనల్ ఎస్పీ వీరారెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన వెంట వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వర రావు, డీసీఆర్బీ డీఎస్పీ కృష్ణ కిషోర్, జిల్లాలోని సీఐలు, రిజర్వ్ ఇన్ స్పెక్టర్లు, ఎస్సైలు సిబ్బంది ఉన్నారు.

భగీరథ నీరు అన్ని గ్రామాలకు అందాలి:ఎమ్మెల్యే జీఎమ్మార్



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ - మదనాపురం

మిషన్ భగీరథ నీటిని అన్ని గ్రామాలకు అందించే విధంగా అధికారులు కృషి చేయాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. కొత్తకోట మండల కేంద్రంలో ఆయా గ్రామాల మంచి నీటి సహాయకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజల ఇండ్ల వద్దకు శుద్ధమైన నీటిని విడుదల చేయాలన్నారు. ఎప్పటికప్పుడు నీటిని శుద్ధి చేసేందుకు ఫిల్టర్ బెడ్స్, క్లియర్ చాట్, ల్యాబ్ సదుపాయాలను పరిశీలిస్తూ నీటిని వదలాలన్నారు. గ్రామ గ్రామాన సర్వీస్ మనుషులు ఎటువంటి ఇబ్బందులు రాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. అనంతరం మిషన్ భగీరథ అధికారులు నీటి సంరక్షణ, ఎలక్ట్రికల్ బోర్లు, పంప్ సెట్ నిర్వహణ, ప్లంబింగ్‌పై అవగాహన కల్పించి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఈఈ మేఘారెడ్డి, డీఈఈ జైపాల్‌రెడ్డి, ఏఈఈ శివానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, ల్యాబ్ టెక్నీషియన్లు అంజి, మహేష్, అశోక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు వైద్య పరీక్షలు



వీపనగండ్లలో..

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం వైద్యశాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి మందులు, సబ్బులు, కొబ్బరి నూనె, బూట్లు, గ్లౌజులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో సుజాత, ఎంపీవో శ్రీరామ్‌రెడ్డి, వైద్యులు, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, ఆయాగ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో..

వీపనగండ్లలో...

వీపనగండ్ల: మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఉమ్మడి మండలాలలోని గ్రామపంచాయతీ కార్మికులకు డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం సబ్బులు గ్లౌజులు, డ్రెస్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీపనగండ్ల ఎంపీడీవో శ్రీనివాసరావు, చిన్నంబావి మండలం ఎంపీడీవో రమణా రావు, డాక్టర్ కరుణశ్రీ, డాక్టర్ హేమవర్ధన్, సూపర్‌వైజర్లు ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

3

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శుక్రవారం | సెప్టెంబర్ 27, 2024 | www.navatelangana.com

ఎంఈఓలకు సన్మానం



నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండల విద్యాధికారిగా దాదాపు 6 సంవత్సరాలుగా పనిచేసిన కే శ్రీనివాసులు అలాగే నెల రోజుల పాటు పనిచేసిన భాస్కర్ రెడ్డి నూతనంగా మండల విద్యాధికారిగా సత్యనారాయణ శెట్టి కి మండల ఉపాధ్యాయలు ఉపాధ్యాయ సంఘాలు సన్మాని ంచారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా మండల విద్యాధికారిగా విధులు నిర్వహించిన శ్రీనివాసులు విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు.కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు యూటీఎఫ్ మండల అధ్యక్షులు ఎండి నజీర్ ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు పీఆర్ టీయూ మండల అధ్యక్షులు రమేష్ పవర్ పిఆర్టియు తెలంగాణ మండల అధ్యక్షులు జైపాల్ రెడ్డి ,ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాగర్ కర్నూల్ లో దొంగలు హల్ చల్

- జిల్లా కేంద్రంలో నాలుగు షాపులపై దాడి

నవతెలంగాణ- నాగర్ కర్నూల్ రూరల్

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బుధవారం రాత్రి దొంగలు నాలుగు కిరాణా షాపుల షట్టర్స్ తాళాలు విరగొట్టి లూటికి పాల్పడ్డారు. వివరాల్లోకి వెళితే, జిల్లా కేంద్రంలో నల్లవెల్లి రోడ్డు, గీత డైరీ సమీప వెంకటేశ్వర కిరాణా (పాపిశెట్టి నరేందర్)షాపులో రాత్రి మూడు గంటల సమయంలో దొంగలు షట్టర్స్ తాళాలు విరగొట్టి, రూ.40వేలు. కొంత విలువైన వస్తువులు దొంగిలించారు.దీనికి ముందు, నాగర్ కర్నూల్ ప్రధాన రోడ్డులోని సాయి గణేష్ సూపర్ మార్కెట్ షాపు, నల్లవెల్లి రోడ్డులో గీత డైరీ కి ముందు ఉన్న మరో రెండు షాపుల తాళాలు విరగొట్టారు.కానీ, షట్టర్స్ మధ్య లాక్స్ తెరుచుకోనందున విఫలమయ్యారు. అనంతరం వెంకటేశ్వర కిరాణా షాప్ ను లూటీ చేశారు. షాప్ యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోవర్ధన్ తెలిపారు.

గురుకుల పాఠశాలను సెక్రటరీ వర్షిణి సందర్శన

నవతెలంగాణ బిజినేపల్లి

మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వాళ్లకు ఉన్నటువంటి అవసరాలు విద్యార్థులను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఇంటర్ విద్యార్థులను మరియు పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మార్చిలో జరగబోయే పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకొని మన సొసైటీ కి మంచి పేరు తేవాలని సెక్రెటరీ విద్యార్థులతో చెప్పారు. సెక్రటరీతో పాటు అడిషనల్ సెక్రెటరీ హనుమంతనాయక్, జోనల్ ఆఫీసర్ నిర్మల ఉన్నారు. సెక్రెటరీ తో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సుమతి పాఠశాల అవసరాలను ఉపాధ్యాయుల సమస్యలను సెక్రెటరీకి వివరించారు. సెక్రెటరీ తొందరలోనే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీలకు బీఎల్ఓ పెండింగ్ బిల్లులు చెల్లించాలి



నవతెలంగాణ కొల్లాపూర్

అంగన్వాడీలకు మూడు సంవత్సరాల బీఎల్ఓ పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ అన్నారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయం ముందు అంగన్వాడీలతో కలిసి ధర్నా చేశారు. అనంతరం వినతిపత్రాన్ని కొల్లాపూర్ ఆర్డిఓ నాగరాజ్‌కి ఇచ్చారు.ఆ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ అంగన్వాడీలకు మూడు సంవత్సరాల నుండి బీఎల్ఓ డ్యూటీ చేసిన డబ్బులు ఇవ్వకుండా అంగన్వాడీలతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల అంగన్వాడీలకు బీఎల్ఓ డబ్బులు వచ్చి నాగర్కర్నూల్ జిల్లాకు రాకపోవడం ఏంటని ప్రశ్నించారు. నాగర్ కర్నూల్ జిల్లా అధికారులు అందరూ కలిసి కుమ్మక్కై అంగన్వాడీల బిఎల్ఓ డబ్బులు స్వాహా చేశారా అనే అనుమానం వస్తుందన్నారు. ఇప్పటికైనా అంగన్వాడీల బిఎల్ఓ పెండింగ్ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం,కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ హనుమంతు, అంగన్వాడీల జిల్లా నాయకురాలు సుజాత, మాధవి, గోవిందమ్మ కాజాభాను, అనురాధ,సుజాత సుధారాణి, శ్యామల,హేమలత పార్వతి, దేవమ్మ, వరలక్ష్మి చెన్నమ్మ, జిలేఖ, ఇందిరా మంగమ్మ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

ఎస్జీఎఫ్ లో గీతాంజలికి ప్రథమ బహుమతి



నవ తెలంగాణ- నాగర్ కర్నూల్ రూరల్

జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 24న జరిగిన మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్)లో స్థానిక గీతాంజలి పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచిందని ప్రిన్సిపాల్ ఆర్ జోసెఫ్ తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సెప్టెంబర్ 24న నిర్వహించిన మండల స్థాయి అండర్ 14 (బాలురు) ఖో-ఖో విభాగంలో నాగర్ కర్నూల్ గీతాంజలి హై స్కూల్ కు ప్రథమ బహుమతి లభించిందన్నారు. ఫైనల్లో తూడుకుర్తి, గీతాంజలి హై స్కూల్ జట్ల మధ్య జరిగిన రసవత్తర పోరులో నాగర్ కర్నూల్ గీతాంజలి హైస్కూల్ ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.బహుమతి గెలుపొందిన విద్యార్థులను,పీఈటి కృష్ణను గీతాంజలి పాఠశాల యాజమాన్యం ఈ సందర్భంగా అభినందించారు.

బీసీ మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ- వంగూరు

వంగూర్ మండల కేంద్రములో బీసీ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో బీసీ మహాధర్నా పోస్టర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28 కల్వకుర్తి పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం తాహాసీల్దార్ కార్యాలయం ముందు బీసీ సమగ్ర కులగణన స్థానిక సంస్థలలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ధర్నా కు అన్ని బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దారమోని గణేష్ చిత్తాపురం అనిల్ పెనుగొండ పర్వతాలు, తిరుపతయ్య , వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాల బిల్లులకు పాలాభిషేకం

నవతెలంగాణ - బల్మూరు



గత రెండు నెలలుగా పెండింగ్ లో ఉన్న పాల బిల్లులు రావడంతో మండల కేంద్రంలో పాలాభిషేకం చేశారు. స్థానిక పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ వెంకట్రావు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు విజయ డైరీ వారికి సీఎం రేవంత్ రెడ్డి అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఇంకా రెండు బిల్లులు అందవలసి ఉందని అవి కూడా త్వరలో అందజేయాలని ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఖదీర్ యువకులు కార్యకర్తలు ఉన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

- కో ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్

తెలకపల్లి : బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోనేర్ సంస్థ అసిస్టెంట్ కో ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శాంతి నికేతన్ విద్యాలయంలో బాల్య వివాహాల నిర్మూలన సామాజిక బాధ్యతగా గుర్తించి పనిచేస్తాననీ విద్యార్థులు. ఉపాధ్యాయుల తో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండని అమ్మాయికి మరియు 21 సంవత్సరాలు నిండని అబ్బాయికి వివాహం చేయకూడదు. అది చట్ట ప్రకారం నేరం.దీనికి గాను రెండు సంవత్సరాల జైలుశిక్ష, లక్షరూపాయల జరిమానాతో పాటు దీనిలో భాగమైన అమ్మాయి, అబ్బాయి, వారి తల్లిదండ్రులు, బంధువులు,పెళ్ళి నిర్వాహకులు, మద్దతుదారులు అందరూ శిక్షింపబడతారు. ఎక్కడైనా బాల్యవివాహలు జరుగుతున్నట్లు నాకు తెలిసినా, నేను చూసినా వెంటనే సంబంధిత అధికారులకు "చైల్డ్ లైన్" 1098 కి, పోలీస్ శాఖ-100కు, కోనేరు కోనేర్ సంస్థ వారికి, గ్రామకార్యదర్శికి, తహసీల్దారుకు, చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు అధికారికి, సిడిపిఒ,బిబిఎ హెల్ప్ లైన్ నెంబరు 18001027222 వారికి, అంగన్వాడి వర్కర్లకు, పాఠశాల టీచర్లకు, ప్రజాప్రతినిధులకు తక్షణమే సమాచారం అందిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.ఈ కార్య క్రమం ప్రిన్సిపల్ దీపా సెబాస్టియన్ శ్రీను,వెంకటేశ్వర్లు,రాజేందర్, ప్రసాద్,రమేష్,కళ్యాణ్,తిరుపతయ్య, పర్శ రాములు,సురేందర్ రావు,ఇంద్ర కుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విప్లవ వీరవనిత చిట్యాల ఐలమ్మ

- నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి,
- భూమి కోసం పోరాటం చేసిన వీరనారి ఐలమ్మ
- ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



బిజినేపల్లిలో..



కందనూలులో..

నవతెలంగాణ-కందనూలు

వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకుని గురువారం జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, డీఎఫ్ఓ రోహిత్ గోపిడి, అదనపు కలెక్టర్ దేవ సహాయం, చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి, మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో భూస్వామ్య వ్యవస్థ వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మ పోరాట పటిమ మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. సామాజిక న్యాయం ఆత్మగౌరవం కొరకు ఆమె పోరాటం చేసిందన్నారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం పోరాడిన వీరవనిత అని కొనియాడారు. మహిళ పోరాట శక్తికి ప్రతీకగా నిలిచిన ఐలమ్మ, దొరల ఆధిపత్యానికి వ్యతిరేకంగా జరిగిన రైతాంగ పోరాటానికి ఊపిరిపోసిన యోధురాలని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఖాజా నజీమ్ అలీ అఫ్సర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

నాగర్ కర్నూల్ రూరల్ : జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో వీరనారి చిట్యాల ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ సిహెచ్ రామేశ్వర్,జిల్లా ఎస్పీ అదనపు ఎస్పీతో, ఏఆర్ఎ భరత్, ఏఆర్డి ఎస్పి చారి, డిసిఆర్బిసిఐ, ఆర్ఐ, పాల్గొన్నారు.

వంగూరు : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమి కోసం గుత్తి కోసం ఎన్నో పోరాటాలకు నడుం బిగించి ముందుకు వచ్చిన చాకలి ఐలమ్మ ఆశయాలను కొనియాడాలని వివిధ ప్రజా సంఘాల నాయకులు అన్నారు. ఆమె జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు గుడ్ల నర్స సుమను, గౌరవ అధ్యక్షులు సాయిలు, బీసీ సంఘం అధ్యక్షులు జువ్వ కృష్ణయ్య ,సీఐటీయూ నాయకులు శివ రాములు, ఎల్లా గౌడ్, నిరంజన్, మురళి రఫీ నారాయణ పర్వతాలు, రాఘవేందర్, వెంకయ్య ,శ్రీరాములు ,కృష్ణ ,హనుమంతు రామచంద్రం తదితరులు ఉన్నారు.

కందనూలు : చాకలి ఐలమ్మ 129 వ జన్మదిన వేడుకలను నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున కలెక్టర్ కార్యాలయంలో గురువారం రోజున బీసీ సంక్షేమ అధికారులు నిర్వహించిన జయంతి వేడుకలకు బీసీ సంఘాల నాయకులు,కుల సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు పాల్గొని విజయవంతం





బిజినేపల్లిలో..

చేశారు.కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారుల ఆహ్వానం మేరకు బీసీ పొలిటికల్ నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి ఉన్నారు.

కల్వకుర్తి టౌన్ : భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం రజాకార్లతో పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలని మున్సిపల్ చైర్మన్ సత్యం అన్నారు. పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద చాకలి ఐలమ్మ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో సత్యం,మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్,సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య,బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షుని రాజేందర్ నాయకులు సదానందం గౌడ్, గోపాల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఊరుకొండ : భూమికోసం.. భుక్తి కోసం.. వెట్టి చాకిరి విముక్తి కోసం నియంతలపై శివంగిలా తిరగబడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పిన ధీర వనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని ఊరుకొండ తహసిల్దార్ రామ్ కోటి అన్నారు. గురువారం ఊరుకొండ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ కార్మిక సంఘాల సమాఖ్య నియోజకవర్గ కమిటీ ఇంచార్జ్ మ్యాథరి కృష్ణయ్య తెలంగాణ మాదిగల సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జ్ గువ్వల లక్ష్మణ్ ల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది, కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాలు, పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 129వ జయంతిని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సూర్య పాక హనుమంతు ,మండల శాఖ కార్యదర్శి చంద్రశేఖర్, శుభకర్ ,మహమూద్, మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : సీపీఐ ఆధ్వర్యంలో కొల్లాపూర్ మండల కేంద్రంలో చిట్యాల ఐలమ్మ కి ఘన నివాళులు అర్పించారు.కార్యక్రమంలో కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు ,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్ , సిపిఐ మొల్ల చింతపల్లి శాఖ కార్యదర్శి జంగం శివుడు, చాకలి సాయికుమార్, గోవిందు, రాముడు, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు

తెలకపల్లి :తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అందించిన స్ఫూర్తితో ముందుకు వెళదామని ఆమె ఆశయాలను కొనసాగిద్దామని తహసీల్దార్ జాకిర్ అలీ, ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు గురువారం మండల కేంద్రంలో ,పరిసర గ్రామాలలో ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో తహసీల్దార్ జాకీర్ అలీ,ఎంపీడీవో శ్రీనివాసులు, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, రజకసంఘం గౌరవ అధ్యక్షులు బక్కయ్య, ఈవో భాస్కర్, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు వార ణాసి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు లక్ష్మమ్మ ,విజయలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిస్సార్, శ్రీనివాస్ రెడ్డి, బాలగౌడ్, మొగిలి నిరంజన్, రజక సంఘం మండల నాయకులు మెట్రో శివ, అబ్బాసు, భాస్కర్, పవన్ కుమార్, వెంకటయ్య, శివకృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : సెప్టెంబర్ 26 నవతెలంగాణ మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 129వ జన్మదిన వేడుకలు రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలోమాజీ ఎంపిటిసి బాలస్వామి, అల్లోజి, రఘు బాబు , రజక సంఘం నాయకులు మల్లేశ్, సురేష్,మల్లేష్, రాజు, శేఖర్ పాల్గొన్నారు

కొల్లాపూర్ : కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆర్డీఓ ఆఫీస్ ఎదురుగా చాకలి ఐలమ్మ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు. పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో కొల్లాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ షేక్ రహీం పాషా ,మాజీ సర్పంచ్ మేకల నాగరాజు, పిన్నంశెట్టి శేఖర్, రెడ్డి సత్యం, రమేష్ సిఆర్పిఎఫ్, మేకల కిషోర్ ఖాదర్ బాషా, మేకల రాముడు సాయిలు సురేందర్ సింగ్ ఫైజుద్దీన్ కర్నె వాసు, నరసింహ, కర్నె శివ కిరణ్ తేజ గౌడ్ రవి నాయుడు,బోరెల్లి మహేష్, ఎల్ల గౌడ్, చాపల రాజు వెంకటయ్య శేఖర్ శివ బాలరాజు అంజద్ శేషు,సోడాల మురళి రజకసంఘం అధ్యక్షులు తిప్పరాజులసన్ని భవాని శేఖర్,వెంకటస్వామి, శివశంకర్,స్వామి కురుమయ్య, పాండు,కుమార్ సురేష్ తిరుపతయ్య రాముడు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : కోఠిలోని మహిళా కళాశాల యూనివర్సిటీ పేరును వీరనారి చాకలి ఐలమ్మ పేరును పెట్టాలని బీఆర్ఎస్వి విద్యార్థి సంఘం నాయకుడు డి శేజిల్లాఖర్, రాజు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం కొల్లాపూర్ గర్ల్స్ హైస్కూల్లో చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో విద్యార్థి సంఘం నాయకులు శ్రీరామ్, ప్రశాంత్, శివ, ప్రవీణ్ ,విద్యార్థులు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో : మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అనుచరులు మాజీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి బైక్ ర్యాలీ చేసి వీరనారి చిట్యాల ఐలమ్మ విగ్రహం పూలమాలలు వేశారు. ఐలమ్మ స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించే దిశగా నాటి బీఆర్ఎస్‌కూడా కృషి చెస్తుం దన్నారు. నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేయడమే ఐలమ్మకు మనమర్పించే ఘన నివాళి అని తెలిపారు..



కొల్లాపూర్‌లో..





ఊరుకొండలో..



కొల్లాపూర్ రూరల్‌లో..







వంగూరులో..



తెలకపల్లిలో..

వట్టెం పంప్ హౌజ్ లో నీటి తోడివేత పూర్తి

- అదనపు కరెంట్ పనులకోసం 62 కోట్లు మంజూరు
- ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

నవతెలంగాణ- కందనూలు



వట్టెం రిజర్వాయర్ లో నీటి తోడివేత పూర్తయిందని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన వట్టెం పంపు హౌజ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఈ పార్థసారథి, ఇతర అధికారులతో మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...వరద జలాలు రావడం వల్ల రెండు వారాల క్రితం వట్టెం పంప్ హౌస్ మునిగి పోయిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి , రాష్ట్ర మంత్రుల సహకారంతో ఇంజనీర్లు వేగంగా చర్యలు తీసుకోవడం వల్ల కొద్ది రోజుల్లోనే పంప్ హౌస్ లో 30ఫీట్లకుపైగా నీటిని తొలగించడం జరిగిందన్నారు. ప్రస్తుతం పంప్ హౌస్ లో మోటార్లను, ఇతర పరికరాలను శుభ్రం చేయించే పనులు జరుగుతున్నాయి అన్నారు. ఈ పనులు వచ్చే 15 రోజుల్లో పూర్తవుతాయని, అప్పటివరకు మోటార్లు డ్రై ,వెట్ రన్‌కు సిద్ధంగా ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నీళ్లలో మునిగిపోవడం వల్ల మోటార్లకు ఇతర పరికరాలకు ఎలాంటి నష్టం కలుగలేదన్నారు. ప్రతిపక్షాలు పంప్ హౌస్ మునకను రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తురని విమర్శించారు. పంప్ హౌజ్ రన్నింగ్ కు కావాల్సిన విద్యుత్ కోసం సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో రూ. 62 కోట్లు మంజూరు అయ్యా వన్నారు.వీలైనంత త్వరగా వట్టెం రిజర్వాయర్ రైతులు, ప్రజలకు అందు బాటులోకి వస్తుందన్నారు. ఎవరూ తప్పుదోవ పట్టించే మాటలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో ప్రతిసెంటు, కుంటకు సాగునీరు అందించేలా సీఎం సహకారంతో చర్యలు తీసుకుంటానన్నారు.

ప్రతి విద్యార్థికి చట్టాలపై అవగాహన తప్పనిసరి

- జిల్లా సీనియర్ జడ్జి సబిత

నవతెలంగాణ- కందనూలు



అన్యాయాలు, అక్రమాలు, అరాచకాల నుంచి కాపాడుకునేందుకు భారత రాజ్యాంగం అనేక హక్కులు, రక్షణ కల్పిం చిందని ప్రతి విద్యార్థికి క్రమశిక్షణ మంచి అలవాట్లు, విద్యతో పాటు చట్టా లపై కూడా అవగాహన పెంచుకోవాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి సబిత అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి సబిత మాట్లాడుతూ బాల బాలి కలకు చట్టాలపై అవగాహన కలిగి ఉంటే ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. 14-18 ఏళ్ల పిల్లలు మాకు అన్ని తెలుసు అనే భావన లో ఉంటారని,ఇది సరికాదన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు మధుసూదన్ రావు, శ్యాంప్రసాద్రావు, భవాని భాయ్, రాంచందర్, ఖాజా అబ్దుల్ రహీమ్, కోర్టు సిబ్బంది కేశవరెడ్డి, ప్రిన్సిపల్ రాజు పాల్గొన్నారు.

అభయుడి సన్నిధిలో డీకే అరుణమ్మ పూజలు..

నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం ఊరుకొండ మండల పరిదిలోని ఊరుకొండ పేట శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయానికి ఎంపీ డీకే అరుణ రావడంతో ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి, ఆలయ సిబ్బంది, అర్చకులు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, యువనాయకులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఏఎస్ఐ

పెంట్లవెల్లి: పెంట్లవెల్లి మండల కేంద్రంలో గురువారం ఏఎస్ఐ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంక్ వివరాలు గానీ ఓటిపిలుగని అడిగితే తెలియజేయొద్దని అందువలన మీ ఖాతా ఖాళీ అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ మధ్యకాలంలో ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నయని పొరపాటున ఇటువంటి సంఘటన జరిగితే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ రాజన్ గౌడ్, అరవింద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ - తెలకపల్లి



మండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లి గ్రామంలో ఇటీవల పిడుగుపాటుకు గురై మృతి చెందిన బోడ రాములు కుటుంబాన్ని గురువారం నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి పరామర్శించారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆర్థికంగా ఆదుకుంటామన్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన రైతు భరోసానుంచి వచ్చే ప్రతి సహాయాన్ని జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వచ్చే విధంగా కృషి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ వి రాజ మహేందర్‌రెడ్డి,మాజీ సర్పంచ్ యాదవ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,బాలస్వామి, మహేష్, ప్రజలు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థుల, ఉపాధ్యాయుల సమస్యలను తీరుస్తా :ఎమ్మెల్యే

నవ తెలంగాణ కందనూలు

విద్యార్థులు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను తప్పనిసరిగా తీరుస్తానని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అదనపు గది నిర్మాణానికి శంకుస్థాపన చేసి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వైద్యరంగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. సమస్యలను తప్పనిసరిగా పరిష్కరిస్తామని హామీనిచ్చారు. అనేక గ్రామాలలో పాఠశాలల భవనాలు శిధిలావస్థలో ఉన్నాయని నూతన భవన నిర్మాణాలకు ముఖ్యమంత్రితో,జిల్లా కలెక్టర్ మంత్రుల సహకారంతో అత్యధికంగా నిధులను తీసుకువచ్చి తన హయాంలోనే పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకువస్తానని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,విద్యా అధికారులు ,ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బస్సు కోసం రాస్తారోకో చేస్తాం: మాజీ సర్పంచ్

నవతెలంగాణ -బల్మూరు

మండల పరిధిలోని నర్సాయిపల్లి గ్రామానికి అచ్చంపేట ఆర్టీసీ అధికారులు బస్సు నడపకపోతే.. గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అక్టోబర్ 1న లింగాల అచ్చంపేట ప్రధాన రహదారి నర్సాయిపల్లి గేటు వద్ద రాస్తారోకో నిర్వహిస్తామని మాజీ సర్పంచ్ దేశ్య నాయక్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నో ఏళ్లగా బస్సు సౌకర్యం లేకపోవడంతో గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నార పెర్కొన్నారు. అచ్చంపేట డిఎం మధు నాయక్‌కు అనేకసార్లు విన్నవించిన ప్రయోజనం లేదని, అందుకే ఒకటో తారీకు మంగళవారం రోడ్డు దిబ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఇకముందు అచ్చంపేట నుంచి లింగాల మార్గానికి వెళ్లే ఆర్టీసీ బస్సులను నర్సాయిపల్లి గ్రామం మీదుగా లింగాల మండలం సురాపూర్ ద్వారా లింగాలకు వెళ్లే మార్గం బీటీరోడ్డు ఉందన్నారు. ఆర్టీసీ అధికారులు పర్యటనకు వచ్చి రోడ్డు మార్గాన్ని కూడా చూశారని గుర్తుచేశారు.అయినా సంబంధిత ఆర్టీసీ అధికారులు స్పందించడం లేదని తెలిపారు. నర్సాయిపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించకపోతే ప్రకటనలో పేర్కొన్న విధంగానే ఒకటో తారీఖున నర్సాయిపల్లి గేటు సమీపన ప్రధాన రహదారిపై రాస్తారోకో దిగ్బంధనం కార్యక్రమం చేస్తామని వారు హెచ్చరించారు.

మహిళలు అభివృద్ధి చెందాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో ప్రభుత్వ సబ్సిడీతో మంజూరైన ఇందిరా మహిళా శక్తి వ్యాపారాన్ని గురువారం స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ప్రారంభించారు. కోటకొండ గ్రామానికి చెందిన మహిళ సంఘ సభ్యురాలు అయిన కోలుకుంది రాధిక కు మంజూరైన గానుగ నూనె తయారీ కేంద్రాన్ని స్థానిక శాసనసభ్యులు చిట్టెం పర్ణిక రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఇంకా అభివృద్ధి చెందాలని దానికి ప్రభుత్వం తో పాటు కుటుంబ సభ్యులు కూడా సహకరించి సమాజంలో ఒక ఉన్నత స్థానంలో మహిళలు ఉండాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధి చెందడానికి అన్ని విధాలుగా తోడ్పడుతుందని అన్నారు. రాధిక వ్యాపారం ఇంకా దినదిన అభివృద్ధి చెందాలని, మహిళలు ఇంకా ముందడుగు వేసి ఇలాంటి వ్యాపార రంగంలో అడుగు పెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోటకొండ మాజీ సర్పంచ్‌లు జయలక్ష్మి, వెంకట్రాములు గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఎడ్ల రాజు, ప్రభంజన్ రావు, బొల్లు రాములు, కోటకొండ గ్రామ పంచాయతీ కార్యదర్శి చాణిక్య రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రాములు, ఎంపీడీవో సుదర్శన్, మహిళా సంఘాలకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 24 గంటల ఆస్పత్రిగా మార్చాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సలీం గురువారం కోటకొండ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి కి వినతి పత్రం అందించారు. గత 20, 30 సంవత్సరాలుగా ఈ ఆసుపత్రి కొనసాగుతున్నదని, కేవలం 12 గంటలు మాత్రమే ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్నారని, 24 గంటలుగా మార్చి చుట్టుపక్కల 25 గ్రామాలకు వైద్య సేవలు అందించాలని కోరారు. రెగ్యులర్ డాక్టర్ లేకపోవడంతో వైద్యం కుంటుపడిందని, దాంతో ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి స్తోమతకు మించి డబ్బులు ఖర్చు చేసుకునే దుస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి రెగ్యులర్ డాక్టర్‌ని నియమించాలని పూర్తిస్థాయిలో వైద్య సిబ్బంది నియమించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి తప్పకుండా ప్రభుత్వ ఉన్నతాధికారులతో మాట్లాడి 24 గంట ఆసుపత్రిగా మార్చి పూర్తిస్థాయిలో వైద్య సిబ్బంది నియమిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ జిల్లా నాయకులు యాదగిరి డివిజన్ నాయకులు హాజీ, పీవైఎల్ జిల్లా మాజీ నాయకులు హనుమంతు పాల్గొన్నారు.

గంజాయి, డ్రగ్స్‌ని నిర్మూలిద్దాం

- ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు



నవతెలంగాణ - నారాయణపేట

ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో గురువారం మాదకద్రవ్యాలు, డ్రగ్స్, గంజాయి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహమ్మద్ అలీ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పేట టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, శ్రీసాయి హాస్పిటల్ డాక్టర్ గందె కార్తిక్, ట్రైనింగ్ ఎస్ఐ గాయత్రి, కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు, డాక్టర్ కార్తిక్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని అన్నారు. దేశంలో వివిధ రంగాల్లో రాణించాలంటే యువత మేధస్సు నైపుణ్యం అవసరం ఉందని అన్నారు. గంజాయి డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాల వినియోగం వలన యువత శక్తి పెడదారి పడుతుందని ఆరోపించారు. డ్రగ్స్ గంజాయి వాడటం వంటి మత్తు వ్యసనాలకు దూరం చేయకుండా సమాజం అభివృద్ధి చెందని వారు సూచించారు. బడి పిల్లల నుండి యూనివర్సిటీ స్టూడెంట్ దాకా రోజు కూలి నుంచి సాఫ్ట్వేర్ ఉద్యోగుల వరకు, సినీ ప్రముఖులు, వ్యాపారవేత్తలు ఈ మత్తుకు బానిసలు అవుతు న్నారని గుర్తు చేశారు. నేటి సమాజంలో గంజాయి కొనడానికి డబ్బులు ఇవ్వలేదని కన్నవారిని కడతేర్చిన ఉదంతాలు ఎన్నో సమాజంలో కనిపిస్తున్నాయని అన్నారు. డ్రగ్స్ కి అలవాటు పడిన వారికి మానవ ప్రపంచంతో సంబంధాలు ఉండవని, మంచి చెడు విచక్షణ కనిపి ంచదని అన్నారు. నేటి యువత డ్రగ్స్ మాయలో పడి అక్రమ వినియోగానికి చట్టవిరుద్ధమైన డ్రగ్స్ రవణకు పాల్పడుతున్నారని గుర్తు చేశారు. సీఐటీయూ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యాదర్శులు బాల్‌రామ్, మహమ్మద్ అలీలు మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయి సమస్యకు శాశ్విత పరిష్కారాలు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు యువతకి ప్రజా చైతన్యం కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. విద్యాసంస్థల దగ్గర ఉండే చిన్న చిన్న దుకాణాల దారు లకు సైతం డ్రగ్స్ గంజాయి అమ్ముతే కఠినమైన చర్యలు ఉంటాయని వారికి హెచ్చరించాలని కోరారు. పట్టణాలలో గ్రామాలలో డ్రగ్స్ ,గంజాయి అవగా హన కార్యక్రమాలు చేపట్టాలని, యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు కార్యకర్తలు బాలు, దుబాయ్ కృష్ణ, కుమారి, శ్రీను, పవన్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ ఎదుట కౌన్సిలర్ల నిరసన

నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట పట్టణంలో వారం రోజులుగా నీటి సరఫరా లేక ప్రజలు అవస్థలు పడుతున్నా పట్టించుకోక పోవడాన్ని నిరసిస్తూ గురువారం మున్సిపాలిటీ ముందు బీజేపీ కౌన్సిలర్లు కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ముందిపల్ ఫ్లోర్ లీడర్ సత్యరఘుపాల్ మాట్లాడుతూ ప్రజలు నీటి కోసం అవస్థలు పడుతున్నా అధికారులు, పాలకులు పట్టించుకోక పోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. కనీసం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకుండా ప్రజల సమస్యలను గాలికి వదిలేయడం దారుణమని అన్నారు. పాత బోర్లు మరమ్మతు చేయకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. వెంటలే భగీరథ నీటి సరఫరాకు చర్యలు తీసుకో వాలని, ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాఘవేంద్ర, రమేష్, ప్రమీల, అనూష, జయశ్రీ, సిద్ధి విశాలాక్షి, బీజేపీ నాయకులు చిన్న రఘు, విజయ్ నవలే, హన్మంతురావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి ఎస్ జీ ఎఫ్ ఛాంపియన్లుగా గిరిజన గురుకులం క్రీడాకారులు

నవతెలంగాణ - ధన్వాడ

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర క్రీడా మైదానం ధన్వాడలో గత రెండు రోజులుగా నిర్వహించిన మండల స్థాయి ఎస్‌జీఎఫ్ కబడ్డీ , ఖోఖో , వాలీబాల్ పోటీలలో బాలుర విభాగంలో స్థానిక కొండాపూర్ గిరిజన గురుకుల విద్యార్థులు ప్రతిభ చాటి ఓవరాల్ ఛాంపియన్గా నిలిచారు .

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి : జిల్లా అధ్యక్షులు నాగరాజు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూనిఫైడ్ పెన్షన్ స్కీం విధానాన్ని వెంటనే ఉపసంహరించుకొని పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని సీపీఎస్ యూనియన్ గద్వాల్ జిల్లా అధ్యక్షులు నాగరాజు అన్నారు. నేషనల్ మూమెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీం, తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్‌ల ఆధ్వర్యంలో మల్దకల్ మండలంలోని అమరవాయి స్కూల్ కాంప్లెక్స్ లోను,గద్వాల్ మండలం అనంతపురం హైస్కూల్లో భోజన విరామ సమయంలో జిల్లాలోని అన్ని మండలాల్లో ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన యూపీఎస్, ఎన్‌పీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ పాత పెన్షన్ విధానమే ముద్దు అంటూ స్లోగన్స్ ఇస్తూసెప్టెంబర్ 26, పెన్షన్ ఆక్రోష్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగరాజు మాట్లడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సీపీఎస్‌ను రద్దు చేసి తక్షణమే పాత పెన్షన్‌ను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నరేష్ ,ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూనస్ పాషా, పులిపాటి లక్ష్మన్ , పీఆర్టీయూ ఆంజనేయులు , సీపీఎస్ జిల్లా కార్యద ర్శులు అంజి, రాఘవేంద్ర, పుట్ట నాగరాజు, మురళీధర్ రెడ్డి, శాంతన్న, మల్లేష్, నల్లన్న, సీతం నాయుడు, రాఘవులు , సుందర రాజు, సఫాయి రవి, శ్రీకాంత్, రవి శంకర్, యాదేశ్వరి దేవి, లక్ష్మి దేవి , తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి : కలెక్టర్

- ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

నవ తెలంగాణ - నారాయణపేట

ప్రతి ఒక్కరూ చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ ప్రజావాణి హాల్‌లో చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకల సందర్భంగా గురువారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి వీర నారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రజాకర్లను, దేశ్ ముఖ్‌లను ఎదుర్కొన్న పోరాట యోధు రాలు చాకలి ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభు త్వం ప్రతి సంవత్సరం అధికారికంగా జరపడం సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహి ంచడం జరుగుతుందని తెలిపారు. నిజాం నిరంకుశ పాలన లో మగ్గుతున్న తెలంగాణలో తొలి భూ పోరాటానికి, సామా జిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని అన్నారు. నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ఎందరికో స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ సాయుధ పోరాటంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని ఆమె సేవలను కొనియాడారు. తెలం గాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయన్నారు. ఆమె తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని పేర్కొన్నారు. వరంగల్ జిల్లాకు చెందిన చాకలి ఐలమ్మ తెలంగాణ పౌరు షాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన గొప్ప పోరాట యోధురాలు అ న్నారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రతీ ఒక్కరూ ముఖ్యంగా యువత ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సిహెచ్ విశా లాక్షి, కలెక్టరేట్ ఏవో జయసుధ, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి ఇంచార్జ్ అధికారి ఖలీల్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఉమాపతి, బీసీ వసతిగృహ హెచ్ డబ్ల్యు మొహమ్మద్ మాసూద్, కలెక్టరేట్ కార్యాలయ అధికారులు, నారాయణపేట జిల్లా రజక సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్, పట్టణ రజక సంఘం నాయకులు నాగప్ప, కృష్ణ, సురేష్, మడివాల కృష్ణ, రఘు, బైరం కొండ అశోక్, రాజేష్, గోపాల్ పాల్గొన్నారు.

వీరవనిత చాకలి ఐలమ్మ : ఎస్పీ

తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతిని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ సాయుద పోరాటంలో ఉవ్వెత్తున ఎగిసే ఉద్యమానికి ఊపిరి పోసి తన ప్రాణాలను త్యాగం చేసి ఉద్యమ స్ఫూర్తి నింపిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ స్వాతంత్రోద్యమంలో, నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ స్వాతంత్రోద్యమ సమర యోధులను స్మరించుకోవడం మనం దరి బాధ్యతని, వారి ఆశయాలను కొనసా గించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరసింహ, సూపరింటెండెంట్ శంకర్ లాల్, ఆర్ఎస్ఐ శివశంకర్, డీపీఓ, డీసీ ఆర్బి సిబ్బంది, ఆర్మ్డు పోలీసులు పాల్గొన్నారు.

ఐలమ్మ ఆశయాలను కొనసాగిద్దాం : పేట ఎమ్మెల్యే

వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిద్దాం అని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు నాగురావు నామాజీ అన్నారు. రజక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ఎస్ ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే , బీజేపీ నేత నాగురావు నామాజీ మా ట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని గుర్తు చేస్తూ ఒక మహిళ నాటి సమాజంలో ఉన్న పరిస్థితులకు ఎదురొడ్డి పోరాడి ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలిచిన చాకలి ఐలమ్మ ను గుర్తు చేసుకుంటూ, నేటి మహిళలు జీవితంలో ముందుకు రావడానికి తమ వంతు కృషి చేయాలని అన్నారు. మహిళలందరూ చాకలి ఐలమ్మ అడుగుజాడల్లో నడవాలన్నారు. అంతకుముందు జిల్లా రజక సంఘం సభ్యు లు సమర్పించిన నివేదిక నందు అంశాలను తెలియజేస్తూ చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు జిల్లా కేంద్రంలో తగిన స్థలాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తానని, రజకుల అన్ని సమస్యలను పరిష్కారం చేయడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు.మహిళలు ఈ కార్యక్ర మంలో పెద్ద ఎత్తున పాల్గొనడం చాలా అభినందనీయమని, నాకు చాలా ఆనందంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి జీ వెంకట్రామరెడ్డి, సీపీఐ (ఎంఎల్)నాయకులు బి. రాము మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరా ట స్ఫూర్తి భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి నిర్మూలన కోసం పోరాటం చేసిన విధానాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రజక సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిబన్న, గోపాల్, గవినోళ్ల కృష్ణ, కడంపల్లి రఘు, చంద్రశేఖర్ లెక్చరర్, సురేష్ వివిధ మండలాల నుంచి వచ్చిన రజక సంఘం మండల అధ్యక్షులు, కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు.


నారాయణపేటలో..

నవతెలంగాణ - నర్వ

చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం అని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతిని నర్వ మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహం వద్ద నిర్వహించారు. ఎమ్మెల్యేతో పాటు ఇతర పార్టీల ముఖ్య నాయకులు, రజక సంఘ నాయకుల ఆధ్వర్యంలో సాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదిపత్య వర్గాల పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా పోరాడి దొరలను వారి గడీలను బద్దలుకొట్టి తెలంగాణ ప్రజల అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని కాపాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మరికల్

మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ చౌరస్తాలో రజక సంఘం అధ్యక్షులు చాకలి బుచ్చన్న ఆధ్వ ర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయ కులు సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఐల మ్మ భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి ,విముక్తి కోసం, పోరాడి తెలంగాణ ప్రజల తెగువలో పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన తెలంగాణ వీరవనిత అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, మండల అధ్యక్షులు బీ వీరన్న, పీ రఘు, పీ సత్యన్నా, పీ. రామ కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నయ్య, జి గోవర్ధన్, వి నాగ రాజు, మాజీ సర్పంచ్ కె గోవర్ధన్, బసంతు, గొల్ల రాజేష్,సాలె కృష్ణయ్య,అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.


నారాయణపేటలో..


నారాయణపేటలో..


నారాయణపేటలో..


మరికల్‌లో..

అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : రూరల్ ఎస్ఐ



నవతెలంగాణ - నారాయణపేట

విద్యార్థులు పాఠశాలకు వచ్చే పోయే సమయంలో అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రూరల్ ఎస్ఐ రాముడు అన్నారు.ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. గురువారం నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోటకొండ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై రూరల్ ఎస్ఐ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే చదువుపై శ్రద్ధ కన బరచాలని ఈ వయస్సులో చదువుని నెగ్లెట్ చేస్తే జీవితాంతం బాధపడాల్సి ఉంటుందని అన్నారు. ఈ సమయంలో బాగా చదివితే ఉన్నత ఉద్యోగాలు సాధిస్తారని, మంచి ఉద్యోగం వస్తే జీవితాంతం సుఖప డతారన్నారు. లేకపోతే జీవితాంతం కష్టపడాల్సి వస్తుందని అన్నారు. మంచి ఉద్యోగం సాధిస్తే మీ బంధువులలో, స్నేహితులలో, ఊరిలో మంచి గౌరవం ఉంటుందని అన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని దృష్టిలో ఉంచుకొని బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ మొదలగు వాటికి దూరంగా ఉండాలని, ఎవరైనా ఎలాంటి వేధింపులకు గురిచేసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యార్థులు సెల్ఫోన్ కు దూరంగా ఉండాలని, సెల్ఫోన్ వినియోగం తగ్గించుకోవాలని, సెల్ ఫోన్ ని కొత్త కొత్త నూతన విషయాలు తెలుసుకోవడానికి, నాలెడ్జ్ పెంచుకోవడానికి ఉపయోగించుకోవాలి కానీ అనవసరంగా వాటితో గడిపి కాలాని వృథా చేసుకోరాదని తెలిపారు. ఒక గోల్ ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా చదవీ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు బైక్ల పైన చెక్కర్లు కొడుతూ, రాష్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ చేయడం జరుగుతుందని, అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తే ప్రభుత్వ ఉద్యోగాలు కోల్పోవడం జరుగుతుందని హెచ్చరించారు. విద్యార్థులు లైసెన్స్ లేకుండా వాహనాలు నడప రాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మండల అధికారుల సమీక్ష సమావేశం



నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో గురువారం ఎంపీడీవో కొండన్న, తహసీల్దార్ జమీల్ ఆధ్వర్యంలో సూర్య చంద్ర ఫంక్షన్ హాల్‌లో మండ ల అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో బాగంగా రూ.500లకు సిలిం డర్లో అందించాలని లక్ష్యంతో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు. సిలిండర్ అందిన వెంటనే సబ్సిడీ నగదు మీ బ్యాంకు ఖాతాలో నాలుగు రోజుల్లో జమ అవుతుందని తెలిపారు. మరికల్ గ్రామ పంచాయతీ 42 షెటర్లను కొత్త టెండర్ వేయాలని ఆ శాఖకు సంబంధించిన అధికారులను ఆదేశించారు. మండలంలోని గ్రామాలలో ఎక్కువ సమస్యలు విద్యుత్, భగీరథ నీళ్ల, చెరువుల సమస్య అపోలో ఫార్మసీ పక్కన నక్ష బాట ఉద్యాన, సమ స్యల పై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. మండల పరిధిలోని గ్రామాలలో పలు సమ స్యలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా ఎమ్మెల్యే చేతుల మీదుగా సబ్సిడీ సిలిండర్ ప్రొసీడింగ్‌లను అందజేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, ధన్వాడ మండల మాజీ పీఏసీ ఎస్ అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, పట్టణ అధ్యక్షులు హరీష్, మండల అధ్యక్షులు బీ వీరన్న, రామకృష్ణారెడ్డి, కే ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, వివిధ గ్రామాల పంచాయతీ రాజ్, స్పెషల్ ఆఫీసర్లు, పంచా యతీ సెక్రటరీలు, ఆరోగ్య శాఖ, సంబంధించిన అధికారులు, మండల పరిధి లోని వివిధ గ్రామాల ప్రజలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భూములు తెలంగాణవి.. సాగునీరు కర్ణాటకకా..?

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉమ్మడి జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు గట్టు ఎత్తిపోతల పథకాన్ని బుధవారం సందర్శించి, రిజర్వా యర్ సామర్థ్యాన్ని పెంచి పక్క రాష్ట్రానికి లక్ష ఎకరాలకు పైగా సాగునీరు అందించాలనే ప్రతిపాదనతో పర్యటించిన నేపథ్యంలో గురువారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ గట్టు ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గట్టు ఎత్తిపోతల పథకం కొన్ని దశాబ్దాల కల దేశంలోనే అత్యంత వెనుకబడిన మండలం గట్టు మండలం అని, సాగు నీరు అందక వలసలు వెళుతూ అక్షరాస్యత పరంగా అత్యంత వెనుకబాటుతనానికి గురైన ప్రాంతం అన్నారు. పేదరికం నుంచి గట్టెక్కలన్నా, వలసలు ఆగాలన్న గట్టు ఎత్తిపో తల పథకాన్ని ప్రారంభించాలని ప్రజలు, రైతులు కోరుతున్నా, ముఖ్యమంత్రులు మారిన ఇప్ప టికీ కార్యరూపం దాల్చకుండగా పాలకులు మోసంచే స్తూనే ఉన్నారన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న స్థానిక నాయకులు ఈ పథకాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన అది నీటి మూటగానే మారిందని అన్నారు. గత ప్రభుత్వం లో వున్న నాయకులే ప్రస్తుత ప్రభు త్వంలో ఉండి గట్టు ప్రస్తుత గట్టు ఎత్తిపోతల పథ కాన్ని ఆనాడు పూర్తి చేయకుండా, ఇప్పుడు మరో కొత్త నాటకానికి తెరదీంచారన్నారు.ప్రస్తుతం 1.5 టీఎ ంసీల సామర్థ్యంతో నిర్మించాల్సిన రిజర్వాయర్‌ను 15 టీఎంసీలకు పైగా సామర్థ్యాన్ని పెంచాలని ఇక్కడ 33,000 ఎకరాలకు సాగునీరు అందించి పక్క రాష్ట్రంలో కర్ణాటకలోని రాయచూర్‌లో లక్ష ఎకరాలకు పైగా సాగునీరు అందించాలనే ప్రతిపాదన వెనుక ఉన్న మీ వ్యూహం పక్క రాష్ట్రం నాయ కుల మెప్పు కోసమా..? కమిషన్ల కక్కుర్తి కోసమా? అని ప్రశ్నించారు. నెట్టెంపాడు ప్రాజెక్టు ద్వారా రెండు లక్షలకు సాగునీరు అందిస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్న పాలకులు ఇప్పటికీ పూర్తిస్థాయి సామర్థ్యంలో సాగునీరు ఎందుకు అందించడం లేదో..? డిస్ట్రిబ్యూటరీ కాలువలను ఎందుకు పూర్తిస్థాయిలో నిర్మించ లేదో..? సమా ధానం చెప్పాలని అన్నారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఆర్డీఎస్ ద్వారా మనకు రావాల్సిన మన వాటాను తీసుకొని అక్కడి నుంచి వారి వాట ప్రకారం కర్ణాటకకు తక్కువ ఖర్చుతో సాగునీరు అందించొచ్చని అన్నారు. ఈ ప్రతిపాదనపై ప్రభుత్వం పునరాలోచించాలని, లేకుంటే నడిగడ్డ హ క్కుల పోరాట సమితి వ్యతిరేకించడమే గాక గ్రామ గ్రా మాన రైతులకు అవగాహన కల్పిస్తూ ముందుకు వెళుందని అన్నారు. ప్రస్తుతం ఉన్న గట్టు రిజర్వాయర్‌ని పూర్తి చేసి గట్టు, కేటీదొడ్డి ప్రజలకు సాగునీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు , నాయకులు శ్రీనివాస్ యాదవ్, రంగ స్వామి, విష్ణు , గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు, వెంకట్రా ములు,కేటీ దొడ్డి మండల నాయకులు విజయ్, గజేంద్ర, నరసింహ, జమ్మన్న, రఘు పతి, వీరన్న, సామేలు, ఆంజనేయులు, మహమ్మద్ పాషా, రామాంజనేయులు, అడవి అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మండల విద్యాధికారికి సన్మానం

నవ తెలంగాణ - ఊట్కూర్

మండల విద్యాధికారి ఉండడం పట్ల పర్యవేక్షణ సక్రమంగా జరిగి ప్రభుత్వ పాఠశాలలల్లోని బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన జరుగుతుందని తపస్ జిల్లా సమన్వయ కార్యకర్త నర్సింగప్ప, మండల అధ్యక్షుడు కృష్ణ అన్నారు. మండలంలానికి మండల విద్యాధికారిగా ఎన్నికైన చిన్న పొర్ల గ్రామ జెడ్.పీ.ఎచ్.ఎస్ పాఠ శాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాంచంద్రచారిని గురువారం తపస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘ నంగా సన్మానం చేశారు . ఈ సందర్భంగా తపస్ జిల్లా సమన్వయకర్త నర్సింగప్ప, మండల అధ్యక్షులు కృష్ణలు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా మం డల విద్యాధికారులు లేకపో వడం పర్యవేక్షణ కొర వడి విద్యలో నాణ్యత లోపించిందని , ఆ లోపాన్ని నివా రిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 600 పైగా గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులకు మండల విద్యాధికారులగా నియమించడం ఎంతో హర్షనీ యమని పేర్కొన్నారు. ప్రతి మండ లానికి ఒక మండల విద్యాధికారి ఉండటం చేత పర్యవేక్షణ సక్రమంగా జరిగి ప్రభుత్వ పాఠశాలల్లోని బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో తపస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ జిల్లా నాయ కులు మాణిక్ ప్రభు, నర్శింగప్ప ,వెంకట్ రెడ్డి, నాయ కులు నర్సిములు, రవీందర్ నాయక్, ప్రతిభ, బన్నేష్, పృథ్వీరాజ్ పాల్గొన్నారు

ఘన సన్మానం..

నూతనగా మండల విద్యాధికారి రామచంద్ర చారికి ఎంఆర్ సి సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఎంఈఓకు సన్మానం

నవ తెలంగాణ - ఊట్కూర్

మండలకేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో గురువారం పి టి ఆర్ టి యూటీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో నూత నంగా మండల విద్యాధికారిగా బాధ్య తలు చేపట్టిన రామచంద్ర చారిని శాలు వాతో సన్మానించారు. చిన్న పొర్ల గ్రామ జెడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులుగా విధు లు నిర్వహించే వారని ఉపాధ్యాయుల బృందం గుర్తు చేశారు. ఈ కార్యక్ర మం లో పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా కార్యదర్శి కే శ్రీనివాసులు, మండల అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, జగదీష్ కుమార్, ఆనంద్ , గురునాథ్ సుజాత పద్మావతి , సలాం ఫజల్ అహ్మద్ పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

- ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జీ గంట కవితా దేవి



నవతెలంగాణ - జోగులాంబగద్వాల

తక్కువ సమయంలో, ఖర్చులు లేని న్యాయం అందించడానికి లోక్‌అదాలత్ నిర్వహి స్తున్నట్లు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి గంటాకవితాదేవి అన్నారు. గు రువారం జిల్లాలోని కే ఎల్ ఐ క్యాంపులోని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్- కేం- అసిస్టెంట్ సెషన్స్ జడ్జీ కోర్టులో మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవా ధికార ఆదేశాల మేరకు.. ఈ నెల 28 తేదీన జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. లోక్ అదాలత్‌లో కేసు లు రాజీ ద్వారా పరిష్కరించబడతాయని, చట్టపరమైన వివా దాలు, రుణాలు, భూ సమస్యలు, కుటుంబ వ్యవహారాలు, చెల్లింపులు మొద లైన సివిల్ కేసులను లోక్ అదాల త్‌లో పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. రెండు వర్గాల వారు ఒకరి నొకరితో రాజీ చేసుకోవడం ద్వారా కేసు ముగుస్తుందని అన్నారు. కక్షిధా రులు రాజీ మార్గాన్ని అనుసరించడంతో సమయం, డబ్బు ఆదా అవుతుందని తెలిపారు. పరిష్కరి ంచబడిన సివిల్ కేసులకు సంబం ధించి కోర్ట్ ఫీజు తిరిగి వారికి చెల్లించ బడుతుందని అన్నారు. కేవలం చిన్న చిన్న క్రిమినల్ కేసులు మాత్రమే అనగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం, చిన్నపాటి దాడులు లోక్ అదాలత్‌లో పరిష్కరించబడతాయని పేర్కొన్నారు. ప్రజలందరూ ఈ అవకా శాన్ని వినియో గించుకోవాలని కోరారు. అనంతరం కోర్ట్ ఆవరణలో నెరెళ్ల వెంకట హైమ పూజిత ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, దారవత్ ఉదయ్ నాయక్ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు తో కలి సి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలోని దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను పంపిణీ చేయనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఎం.సుజాత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అలింకో సంస్థ కలిసి ప్రత్యేక నిర్ధారణ శిబిరం నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. గట్టు మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద ఈ నెల 28న ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు కొన్ని ముఖ్యమైన పత్రాలను తప్పనిసరిగా తీసుకురావాలని, మొదటగా కనీసం 40శాతం వైకల్యం ఉన్నట్టు నిరూపించు సదరం సర్టిఫికేట్, ఆదాయ సర్టిఫికేట్ లేదా తెల్ల రేషన్ కార్డ్ (లబ్దిదారునికి లేదావారి సంరక్షకులకు నెలకు రూ.22,500/- లేదా అంత కం టే తక్కువ ఆదాయం ఉన్నట్టు నిరూపించాలి) తీసుకురావాలని అన్నారు. ఆధా ర్ కార్డు కాపీ యూడీఐడీ (ప్రత్యేక వికలాంగ గుర్తింపు) కార్డు దరఖాస్తుదారుని వయస్సు 16 సంవత్సరాలు కంటే తక్కువ ఉండరాదన్న తెలిపారు. లబ్ధిదారుని వైకల్యం కనబడే విధంగా ఉండే రెండు ఫోటోలు కూడా అవసరం అని పేర్కొ న్నారు. యూడీఐడీ కార్డు లభ్యం కాకపోతే, దరఖా స్తుదారులు తమ దగ్గర ఉన్న సేవా కేంద్రంలో నమోదు చేసుకొని అందులో ఇచ్చిన కాపీని తీసుకు రావాలని సూచించారు. ముఖ్యంగా గత 3 సంవత్సరాలలో కార్యాలయం ద్వారా ఎలాంటి సహాయ ఉపకరణాలు పొం దని వారికి ప్రాధాన్యత అంది స్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి హాజ రయ్యే దివ్యాంగులు, తమ ధ్రువ పత్రాలతో పాటు పైన పేర్కొన్న తేదీలో శిబి రం నిర్వహించే ప్రదేశంలో ఉదయం 9:00 గంటలకు హాజరు కావాలని కోరారు.

ఏకలవ్యుని విగ్రహ ఏర్పాటు చేస్తామని వినతి



నవతెలంగాణ - అయిజ

అయిజ మున్సిపాలిటీ పరిధిలో ఏకలవ్యుని విగ్రహం ఏర్పాటు చేస్తామని ఎరుకలి సామాజిక నేతలు పేర్కొన్నారు. గురువారం ఎస్టీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ వై. శివ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ఏదైనా ఒకటి ప్రధాన సర్కిల్లో ప్రతిష్టిం చాలని అందుకు స్థలం కేటాయించాలని మున్సిపల్ కమిషనర్, చైర్మన్‌ను కోరారు. ఐజలో ఏకలవ్యుని విగ్రహం లేదని ,ఎరుకుల సంఘం నాయకులు విగ్రహం ఏర్పాటు చేయాలని ఎరుకలి సామా జిక వర్గం నేతలు సొంత ఖర్చులతో ఏర్పాటు చేసుకుంటామని పేర్కొన్నారు. అందుకు స్థలం కేటాయించాలని ఉన్నతాధికారులను కోరారు. అందుకు స్పందించిన అధికారులు ఖచ్చితంగా విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారని తెలిపారు.

ఓబులంపల్లెలో స్వచ్ఛ్ భారత్

నవతెలంగాణ - ధరూర్

మండలంలోని ఓబులోనిపల్లి గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి వసంత్ మాట్లాడుతూ గ్రా మంలో, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.చెత్తను పంచాయతీ ట్రాక్టర్‌లో వేయాలని,మరుగుదొడ్లు వాడాలని, పరిశుభ్రత పాటిం చాలని, వర్షాకాలంలో వచ్చే విష జ్వరాలు, వ్యాధుల పై వివరి ంచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ అసెంబ్లీ అభ్యర్థి సురేష్, జమ్మన్న, వెంకటేష్, బువ్వన్న, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

బాలికలు తప్పక పౌష్టిక ఆహారం తీసుకోవాలి



నవతెలంగాణ - గట్టు

మండలంలోని బోయలగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషణ అభియాన్ సంబురాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సీడీపీఓ ఇన్చార్జి నాగరాణి పాల్గొన్నారు. అనంతరం ఆమె అంగన్వాడీ కేంద్రంలోని అధికారులను పరిశీలించి అక్కడున్న వాళ్లతో విద్యార్థుల తో అన్న ప్రసన్నం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిషోరబాలికలకు రక్త హీనత, వ్యక్తిగత పరిశుభ్రత అవగాహన కల్పించారు. ఆడపిల్లలు 18 సంవత్స రాలు నిండిన తర్వాతనే పెళ్లిళ్లు చేసుకోవాలని బాలికలకు సూచించారు. గర్భిణులు పౌష్టిక ఆహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్య ంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వాసంతి , అంగన్వాడీ టీచర్లు , ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కేటీదొడ్డి ఎంఈఓగా కే.వెంకటేశ్వరావు



నవతెలంగాణ - ధరూర్

రాష్ట్ర ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు .. జోగులంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండల విద్యాధికారిగా కె.వెంకటేశ్వరరావుకు మండల విద్యాధికారిగా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మండల విద్యాధికారిగా కె.వెంకటేశ్వరావు గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.

విద్యార్థులను పాఠశాలలకు పంపించాలి

- ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు



వతెలంగాణ - గట్టు

విద్యార్థులను రోజు పాఠశాలలకు పంపించాలని ఉపాధ్యాయులు కోరారు. కలెక్టర్ బీ.ఎం సంతోష్ కు మార్ ఆదేశాల మేరకు.. గురు వారం గట్టు మండ లంలోని మాచర్ల జిల్లా పరిషత్ ప్రధానో పాధ్యా యుడు వెంకటేశ్వర్లు ఆధ్వరంలో ఉపాధ్యా యులు పొలంబాట పట్టారు. పొలం లోని ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు పత్తి పంటలు పని చేస్తున్న విద్యార్థుల దగ్గరికి వెళ్లి ప్రతిరోజు పాఠశాలకు వచ్చి చదువుకుంటే రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్ ఉంటుందని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులను పాఠశాలకు పంపించకుండా పొలం పనులు చేయిస్తే ఇది చట్టపరంగా నేర మని తల్లిదం డ్రులకు సూచి ంచారు. పిల్లలతో పనులు చేయిస్తే బాల కార్మిక చట్టం కింద చర్యలు తీసుకుం టామన్నారు. ప్రతిరోజు మీరు పిల్లలను పాఠశాలకు పంపిం చాల్సిన బాధ్యత మీదేనని అన్నారు. పాఠశాల ఉపాధ్యా యుడు రఘు, నవీన్, సీఆర్పీ రమేష్, ఎంబీఎఫ్ ఫౌండేషన్ నరసన్న తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర చైతన్య మహాసభలను జయప్రదం చేయండి

- దళిత జర్నలిస్టుల ఫోరం జిల్లా అధ్యక్షులు దాదపోగు వెంకటన్న



నవతెలంగాణ - ధరూర్

ఈ నెల 27న (శుక్రవారం) హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగే దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని దళిత జర్నలిస్టుల ఫోరం జోగులంబ గద్వాల జిల్లా అధ్యక్షులు దాద పోగు వెంకటన్న గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ మహా సభలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ , రాష్ట్ర అధ్యక్షులు జాను హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. వివిధ జిల్లాల నుంచి దళిత జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. దళిత జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ప్రతి జిల్లాలో అక్రిడేషన్ కమిటీలో ఒకరికీ స్థానం కల్పించాలని , ప్రతి దళిత జర్నలిస్టులకు దళిత బంధు వర్తింపజేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని హైదరాబాదులో అన్ని జిల్లాల కమిటీలు తీర్మానించి ప్రభుత్వానికి నివేదించనున్నట్లు పేర్కొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాటంలో..

ఐలమ్మ పాత్ర కీలకం

- కలెక్టర్ బీ.ఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ పాత్ర విశేషమైనదనీ, ఆమె మహిళా చైతన్యం, శక్తికి ప్రతీక అని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. గురు వారం ఐ.డీ.ఓ.సీ అవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన వీరనారి, శ్రామిక పోరాట యోధు రాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలం గాణ ప్రజల హక్కుల కోసం భూస్వాముల అక్ర మాలకు వ్యతిరేకంగా పోరాడి, బహు జన ఆత్మగౌరవానికి , మహిళా చైతన్యానికి మార్గం చూపారని ఆమె సేవలను కొని యా డారు. ఆమె పోరాటం కేవలం వ్యక్తిగతంగా సాధించిన విజ యం మాత్రమే కాకుండా సమాజంలో అణగారిన వర్గాలకు ఒక గొప్ప ప్రేరణగా నిలిచిందన్నారు. ధైర్యంతో మహి ళలకు మార్గదర్శకంగానిలిచారాని,తెలంగాణలో మహిళా చైత న్యాన్ని, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని పునరుద్ధరిచడంలో ముఖ్యపాత్ర పోషించారని అన్నారు.ఆమె చూపిన మార్గం యువత,మహిళలుఆదర్శంగా తీసు కోవాలన్నారు. కార్యక్రమంలో ఏ.ఓ. వీర భద్రప్ప, జెడ్పీ సీ.ఈ.ఓ కాం తమ్మ ,ఇన్ చార్జ్ బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు, ఎస్.సీ సంక్షేమ శాఖ అధికారి సరోజమ్మ అధి కారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీరనారి చాకలి ఐలమ్మ : ఎస్పీ

తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ తన ధీరత్వాన్ని చూపెట్టారని ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. గురువారం తెలంగాణ వీర వనిత, ధైర్య శాలి,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాల యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పి ంచారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రజాకార్లకు వ్యతిరేఖంగా మొక్కవోని ధైర్యంతో ఐలమ్మ ఎధురించిన తీరు అందరికీ ఆదర్శం అని ఐలమ్మ పోరాటాలను కొనియాడారు. మహిళా చైతన్యానికి, ఆత్మగౌ రవానికి ప్రతిక అని మహిళలందరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ కె.గుణ శేఖర్, డి.ఎస్పి సత్యనారాయణ, సాయుధ దళ డి.ఎస్పి నరేందర్ రావు, అన్ని సర్కిల్‌ల సీఐ, అన్ని పోలీస్ స్టేషన్‌ల ఎస్సైలు, జిల్లాపోలీస్‌కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ - గట్టు

మండలంలోని బోయలగూడెం గ్రామంలో చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీరవనిత చాకలి ఐలమ్మ అని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం. రామాంజనేయులు, పెద్ద వీరేష్ గౌడ్, ఎండీ ఖాసీం, గిర్నీ తిమ్మప్ప, వాల్మీకి నాగరాజ్, కురువ వీరేష్, ఎంపీటీసీ నర్సప్ప, ముళ్ల ఖాసీం,చాకలి జగదీష్, శేఖర్,చాకలి శాంతు, చాకలి రా ముడు, చాకలి భీమన్న,చాకలి కృష్ణ,చాకలి తిమ్మప్ప, యువకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ దేవాలయంలోమల్దకల్ మండల బీజేపీ అధ్యక్షులు పాల్వాయి రాముడు ఆధ్వర్యంలో తెలంగాణ మహిళ ధీశాలి, ఉక్కు మహిళ చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకటేశ్వరెడ్డి పాల్గొని మాట్లా డుతూ ఐలమ్మ పోరాట పటిమ ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసు కోవాలన్నారు. పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి సమసమాజ స్థాపనకు కృషి చేసిన ఆమె సేవలు తెలంగాణ సమాజం ఎప్పటికీ మరిచిపోదన్నారు. ఈ కార్యక్రమంలో మండలం కన్వీనర్ నీలిపల్లి తిరుపతి రెడ్డి మండల ఉపాధ్యక్షులు కృష్ణరెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు దర్మల్లి , మండలం ప్రధాన కార్యదర్శి రెడ్డెప్ప , గోకారి నరసింహ, వీరన్న గౌడ్, రవియాదవ్ , ఉలిగేపల్లి రఘు , ఖాజా, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ధరూరు

అణచివేతకు గురైన బలహీన వర్గాల తిరుగుబాటు తత్వానికి, ఆత్మగౌరవ ప్రతిక అని నాయకులు వెంకటేశ్వర రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా గురువారం ధరూర్ మండలం ఉప్పేరు గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు డైరెక్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ వీరనారి చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తిని స్మరించుకుందామని అన్నారు. బలహీన వర్గాలు, నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేయడమే ఐలమ్మకు మనమర్పించే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లారెడ్డి, ప్రతాప్ రెడ్డి, హన్మంతు రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ - ఇటిక్యాల

ఎర్రవల్లి మండలం 10వ పోలీసు బెటాలియన్‌లో తెలంగాణ భూ పోరా టానికి నాంది పలికిన వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ కె.సుబ్రహ్మణ్యం చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ చౌహన్ , రిజర్వ్ ఇన్స్పెక్టర్ రాజు, వెంక టేశ్వర్లు , రాజా రావు, గోపాల్ , ఆర్బీ సింగ్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



జోగులాంబ గద్వాలలో..



జోగులాంబ గద్వాలలో..



మల్దకల్‌లో..



గట్టులో..

మహిళా శక్తి పథకంను వేగవంతం చేయాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మహిళా శక్తి పథకం లక్ష్యాల సాధనకు కార్యాచరణ వేగవంతం చేయాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాల యంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో మహిళా శక్తీ పనుల పురోగతి పై బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారు లతో సమీక్ష నిర్వహి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా శక్తి పథకం క్రింద జిల్లాలోని అన్ని మండలాల్లో యూనిట్లు ప్రయోజన కరంగా, కొత్త ఆలోచనలతో, దీర్ఘకాలం ఉపయోగ కరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికా రులను ఆదేశి ంచారు. ముఖ్యంగా మైక్రో ఎంటం ప్రైజెస్, స్కూల్ యూనిఫాం స్టిచింగ్ యూనిట్లు, బ్యాక్‌యార్డ్ ఫౌల్ట్రీ, ఫౌల్ట్రీ మదర్ యూనిట్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూ నిట్లు, మిల్క్ పార్లర్లు వంటి విభాగాల్లో నెలవారీగా యూనిట్ల గుర్తింపు, స్థాపన, టార్గెట్లను సాధిం చేందుకు మండలాల వారీగా అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్ని యూనిట్లు గుర్తించబడ్డాయి, వాటిలో ఎన్ని గ్రౌం డింగ్ పూర్తి చేశారు.. ఇంకా ఏ యూనిట్లు పూర్తికావలసి ఉన్నా యో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ యూనిట్ల అమలులో తీసుకో వాల్సిన జాగ్రత్తలను కల క్టర్ సూచించారు. ముఖ్యంగా మైక్రో ఎంటర్‌ప్రైజెస్ చాలా తక్కువగా ఉన్నాయని, వీటిని పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, లక్ష్యాలను త్వరగా చేరుకోవాలని ఆదేశించారు. అసిస్టెంట్ ప్రోగ్రామ్ మేనేజర్లను ప్రతి మండలంలో రెండు ఎంబ్రాయిడరీ యూనిట్లు, బటన్ స్విచ్చింగ్ యూనిట్లు, కట్టింగ్ మెషీన్ యూనిట్లను గుర్తించాలని సూచించారు. అసిస్టెంట్ ప్రోగ్రామ్ మేనేజర్లను కమ్యూనిటీ కో ఆర్డినేటర్లకు లక్ష్యాలను అప్పగించి, వారి పనిని పర్య వేక్షిస్తూ లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి మండలంలో బ్యాంక్ లింకేజ్ మెరుగుపరచాలని, బ్యాక్‌యార్డ్ ఫౌల్ట్రీను మండలాల వారీగా గుర్తించి వీటిని త్వరగా గ్రౌండింగ్ చేయా లని, ఇతరులకు ఆదర్శంగా నిలిచేలా ఈ యూని ట్లను అమలు చేయాలని ఆదేశించారు. ఫుడ్ ప్రాసె సింగ్ యూనిట్లు,



మదర్ యూనిట్లు, ఫిష్ యూనిట్లు మొదలైనవి కూడా త్వరగా గ్రౌండింగ్ చేయాలని కల క్టర్ ఆదేశించారు. బ్యాంకర్లు లబ్ధిదారులకు సంబం ధించిన డాక్యుమెంటేషన్, దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ అన్ని దరఖాస్తులను పరిశీలించి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లపై ప్రత్యే కంగా దృష్టి సారించాలని సూచి ంచారు. మండలాల వారీగా అన్ని యూనిట్లు ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, ఏదైనా కొత్త ఇన్నోవేటివ్ యూ నిట్లు ఉంటే, వాటిని గుర్తించి ప్రోత్సహించేందుకు అసిస్టెంట్ ప్రోగ్రామ్ మేనేజర్లు చర్యలు తీసుకోవాలని, క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రగతిలో చురుకుగా పాల్గొని, యూనిట్ల స్థాపన, గ్రౌండింగ్ ప్రక్రియను సకా లంలో పూర్తి చేయాలని అధికా రులకు ఆదేశించారు. ఈ సమావేశంలో అదన పు కలెక్టర్ , డీఆర్‌డీఓ నర్సింగరావు, ఎల్ డీ ఎం అయ్యప్ప రెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖ అదికారి వెంకటేశ్వర్లు, జిల్లా మత్స్య శాఖ అధికారి షకీలా భాను, అడిషనల్ డీఆర్డీఓ నరసింహులు, జిల్లా వ్యవ సాయ అధికారి సక్రియా నాయక్ ,జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు రామ్మూర్తి, ఏపీఎం లు, డీపీఎం లు, వివిధ శాఖల బ్యాంకు మేనేజర్లు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ గ్యాస్ సిలిండర్ .. ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ



నవతెలంగాణ - గట్టు

మండలంలోని పెంచికలపాడు గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గురువారం రూ. 500 సబ్సిడీ గ్యాస్ ప్రోసిడగ్ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ రూ.500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్న హామీని నేరవేర్చామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజ్ గౌడ్, మున్నా నాయక్ జిల్లా అధ్యక్షులు హలీంపాషా , మాచర్ల మాజీ సర్పం చ్ సిద్ధి రామప్ప , మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండీ ఆలీ కెనాన్ , నర్సిములు, డాక్టర్ సురేష్ , రాజు గౌడ్ , తిమ్మప్ప , ఆనందరాజు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న ప్రాపర్టీ కేసులను ఛేదించాలి : ఎస్పీ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పెండింగ్‌లో ఉన్న ప్రాపర్టీ కేసులను సరైన క్లూస్ సేకరించి త్వరగ ఛేదించాలని ఎస్పీ టి. శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు.

గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ పోలీస్ అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని పోలీస్టే షన్లలో పెండింగులో ఉన్న కేసులను వివరాలను పోలీసు అధికారులను అడిగి తెలుసుకుని పెండి ంగులో ఉన్న కేసులలో పారదర్శకంగా విచారణ పూర్తి చేసి కోర్టు లలో చార్జ్‌షీట్ దాఖలు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. గడిచిన గణేష్ ఉత్సవాలు, ఈద్ మీలాద్ వున్ నబీ పండగల సందర్భంగా పోలీస్ అధికారులు పకడ్బందీగా విధు లు నిర్వహించారని అభినందించారు. రాబోయే పండగలను ప్రశాంతంగా జరిగేల ముందస్తు ప్రణాళికతో ఉండాలనీ సూచించారు. ఫోక్సో కేసు లలో సమగ్ర విచారణ చేపట్టి సరైన సాక్ష్యాధా రాలను కోర్టుకు సమర్పించి నిందితులకు త్వరిత గతిన శిక్షపడేలా కృషి చేయాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు జాతీయ రహదారిపై అవసరమైన ఏర్పాట్లు చేయించాలని ఆదేశించారు. జిల్లాలో ట్రాఫిక్ నిబంధనలు వాహనదారులు పాటించేలా చూడాలనీ, ఉల్లం ఘించిన వారికి ఈ చలాన్స్ ద్వారా జరిమానాలు విధించాలని అన్నారు. నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై, ఓపెన్ ఏరియాలో మద్యం సేవించే వారి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ ల వారీగా వర్టికల్ పర్ఫామెన్స్‌ను పరిశీలించారు. నేరాలు జరిగే ప్రదేశాలలో గస్తీ సిబ్బందిని పెంచాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పై నిరంతరం నిఘా ఉంచి, వారి కదలికలను గమనించాలని సూచించారు. చోరీ కేసులో నింది తులను కనిపెట్టి, చోరీ సొత్తును రికవరీ చేసి బాధి తులకు న్యాయం చేకూరేలా కృషి చేయాలని కోరా రు. 28న జరిగే లోక్ అదాలత్ దృష్టి సివిల్, కుటు ంబ తగాదాలు, ఇతర బెయిలబుల్ కేసులలో, పెట్టీ కేసులలో ఇరు వర్గాలను కౌన్సెలింగ్‌నిర్వహించి రాజీ కుదిర్చేవిధంగా చూడాలని అన్నారు. జిల్లాలో పేకాట, పీడీఎస్ అక్రమ రవాణాను ఎట్టి పరిస్థి తుల్లోనూ జరగకుండా చూడాలని అన్నారు. ప్రభు త్వం రైతుల వద్ద వడ్లు కొనేందుకు సిద్ధమవు తున్నం దున ఇతర రాష్ట్రాల నుంచి వడ్లు రాకుండా జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసుకోవాలని అందుకు ఇతర శాఖల సమన్వయంతో ముందుకూ వెళ్లాలని సూచించారు. విద్యా సంస్థలలో బాలికల పై జరిగే లైంగిక నేరాలు, ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల పై విస్తృతంగా అవగహన కార్యక్ర మాలు చేపట్టాలని అన్నారు.అనంతర పోలీస్ సిబ్బ ంది వాహనాలను పరిశీలించారు. విధి నిర్వహ ణలో పోలీస్ వాహనాలు ఏలాంటి ట్రబుల్స్ రాకుండా చూడాలని, ప్రతి వాహ నానికి ఇన్ టైం లో సర్వీసింగ్ చేయించాలని ఎంటీఓ అధికారికి సూచించారు.

అధికారులు,సిబ్బందికి ప్రశంసా పత్రాల అందజేత ..

గత నెలలో జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్‌ల అధికారులు ఆంటీ నార్కోటిక్ అవగహన సదస్సులు నిర్వహించి విద్యార్థులను చైతన్యం పరచినందున చీఫ్ ఆఫీసు నుంచి వచ్చిన ప్రశంస పత్రాలను ఎస్పీ విజయ్ భాస్కర్ -ఎస్సై ఐజ, చంద్ర కాంత్- ఎస్సై మనోపాడ్, సంతోష్ - ఎస్సై శాంతి నగర్, స్వాతి - కోదండాపూరు, వెంకటేష్ - ఎస్సై ఇటిక్యాల, మల్లేష్ - ఎస్సై గట్టు, శ్రీనివాస రావు - ఎస్సై కేటీదొడ్డి (ఓల్డ్) లకు అందజేసి అభినందించారు. అలగే జిల్లాలో బ్లూ కోల్ట్, డయల్ - 100 కాల్స్ కు వెంటనే స్పందించిన సమస్యను పరిష్కరిం చడంలో ప్రతిభ చూపినా ఆలంపూర్(ఆంజనేయులు, యుగేందర్ పీసీఎస్) గద్వాల్ టౌన్ (రేఖ రెడ్డి, యశ్వంత్ పీసీఎస్) శాంతి నగర్ (తిమ్మప్ప, ప్రకాష్ పీసీఎస్, సిబ్బందిని ఎస్పీ ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కె.గుణ శేఖర్, డీఎస్పీ సత్యనారాయణ, సాయుధ దళ డీ.ఎస్పీ నరేందర్ రావు, అన్ని సర్కిల్ ల సీఐ, పోలీస్ స్టేషన్‌ల ఎస్సైలు, జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఆశన్నను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ - మల్దకల్

మండలం బిజ్వారం గ్రామానికి చెందిన గుడి కట్టి ఆశన్న అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొంది స్వగృహానికి చేరు కున్నారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు గురువారం ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించి. ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బాసు హనుమంతు నాయుడు, శేఖర్ నాయుడు, తిరుమలేష్, మెకానిక్ గోవి ందు, మాజీ సర్పంచ్ కృష్ణా, గర్కా వెంకటన్న,మాజీ సర్పంచ్ చిన్న ఆశన్న, కొం కాల ఆశన్న, మూడురోటేలా వెంక టన్న, కొత్తగేరు అశన్న , చాపకండ్ల కరెన్న, మీసేవ మధు, కొంకాల రాముడు, పడాలోంబావి సవరన్న తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సామాజిక అవగాహన విద్యార్థుల్లో పెంపొందించడం అభినందనీయం.

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ- వెల్దండ

విద్యార్థులలో సామాజిక అవగాహన పెంపొందించడం నేటి సమాజానికి ఎంతో అభినంద నీయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం వెల్దండ మండల పరిధిలోని అజలాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులచే రచించబడిన దేవ గన్నేరు పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు చెప్పిన కవితా సంపుటికలు , వానిలకు అతిథులు గ్రామస్తులు మంత్రముగ్ధులయ్యారు. ఈ కార్యక్ర మంలో మండల నాయకులతో ఉపాధ్యాయులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

ముగురు కాల్వలో పడి వ్యక్తి మృతి

నవ తెలంగాణ - మిడ్జిల్

మురుగు కాలువలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మిడ్జిల్ మండలం చిలువేరు గ్రామంలో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది.మిడ్జిల్ ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు వివరాల ప్రకారం.. చిలువేరు గ్రామానికి చెందిన బొల్లం కృష్ణయ్య గౌడ్ (33) బుధవారం సాయ ంత్రం గ్రామంలోని తన బంధువుల దినకర్మ కార్యక్రమానికి హాజరయ్యాడు, అనంతరం ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికిన ఆచూకీ లభించలేదు, రాత్రి భారీ వర్షం కురవడంతో గురువారం ఉదయం మురుగు కాలువలో పడి చనిపోయి ఉన్నాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ ఘటనపై మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

నీటి గుంతలో పడి బాలుడు మృతి..

నవతెలంగాణ వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామ శివారు వ్యవసాయ పొలంలో బెక్కరి సుప్రీత్ రెడ్డి (20) నీటి గుంతలో పడి మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. తలకొండపల్లి మండలం వీరన్న పల్లి గ్రామానికి చెందిన గోవర్ధన్ రెడ్డి కి కుప్పగండ్ల గ్రామ రవీందర్ శివారులో వ్యవసాయ భూమి కలదు. వ్యవసాయ పొలంలోనీ నీటి గుంతలో నుండి నీటిని తోడి పశువుల కు పోసేందుకు వెళ్లిన సుప్రీత్ రెడ్డి ప్రమాదవశాత్తు నీటి గుంతలో పడి మృతి చెందినట్లు సమీప వ్యవసాయ రైతులు గమనించినట్లు పోలీసులు తెలిపారు. సుప్రీత్ రెడ్డి మృతి పై కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్నట్లు ఎస్సై గురుమూర్తి తెలిపారు.

కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ .2 లక్షల విరాళ

నవ తెలంగాణ వెల్దండ

ఉమ్మడి వెల్దండ మండల పరిధిలోని చంద్రాయన్ పల్లి గ్రామ ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి వెల్దండ పిఎసిఎస్ చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు రూ . 2 లక్షలు విరాళ అందజేశారు. మాజీ సర్పంచ్ అప్పల సత్తయ్య గౌడ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఆర్థిక సహాయంగా గురువారం సంఘం సభ్యులకు అందజేశారు.ఈ మాజీ అధ్యక్షుడు జమ్ముల సత్తయ్య చిలికేశ్వరం, శ్రీను , జమ్ముల , రాగయ్య ,సీనియర్ నాయకులు కోళ్ల శ్రీను , గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జమ్ముల మాణిక్యం , మాజీ ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు జమ్ముల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసినా ఇంట్లో చోరీ

నవతెలంగాణ మిడ్జిల్

పట్ట పగలే తాళం వేసిన ఇంట్లో 20000 గుర్తు తెలియని వ్యక్తి చోరీకి పాల్పడిన సంఘటన మండలంలోని బోయినపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం బోయిన్పల్లి కృష్ణయ్య రోజువారీగా ఇంటికి తాళం వేసి వ్యవసాయ పొలం కాడికి పోయినారు సాయంత్రం వచ్చి చూసే వరకు బీరువాలో ఉన్న 20వేల రూపాయలు గుర్తు తెలియని వ్యక్తులు తీసుకెళ్లినట్లు తెలిపారు ఘటనపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు బాధితులు కృష్ణయ్య తెలిపారు.

అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందాలి : ఎంపీ

నవతెలంగాణ -కందనూలు

. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల సంక్షేమం కోసం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి, తెలిపారు. ఈ సమావేశానికి మెంబర్ సెక్రెటరీ గా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూలు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి. నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, డీఎఫ్ఓ రోహిత్ గోపిడి, అదనపు కలెక్టర్లు సీతారామారావు ,దేవ సహాయం హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో జిల్లాలో అమలవుతున్న వివిధ కార్యక్రమాల అమలు అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై పూర్తిస్థాయిలో చర్చించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా అభివృద్ధి కోసం విడుదల చేసిన నిధులు తో అధికారుల బాధ్యత గా, సమన్వ యంతో పనిచేసి జిల్లా ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను పథకాలను ప్రజలకు చేరే విధంగా అధికారులు క్రియాశీలకంగా ఉండాలని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి దిశ సమావేశం నిర్వహించడం జరుగుతుందని అందుకు తగ్గ ప్రణాళికలను అధికారులు రూపొందించుకొని తదుపరి సమావేశంలో సమగ్ర వివరాలు అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలను సంబంధించిన కార్యక్రమాలను క్రమమైన అభివృద్ధి ప్రణాళికలను ప్రజలకు అందించే బాధ్యత అధికారులదేనని గుర్తు



చేశారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో ఉంచాలని కోరారు. నాగర్ కర్నూల్ జిల్లాను దేశంలోనే మోడల్ జిల్లాగా రూపొందించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న పథకాలపై అవగాహన కలిగి, అవి గ్రౌండ్ అయ్యేలా బ్యాంకర్లు కృషి చేయాలని బ్యాంక్ ప్రతినిధులకు సూచించారు. ఆర్థిక సంవత్సరం ముగియడానికి గడువు సమీపిస్తున్నందున లక్ష్య సాధనలో వెనుకబడిన బ్యాంక్ ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని వివిధ పథకాల క్రింద కేటాయించిన యూనిట్లు మంజూరు అయ్యేలా చూడాలని అన్నారు.అనంతరం వ్యవసాయ శాఖ పై అధికారి సమీక్ష నిర్వహించారు.డీఆర్డీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఉపాధికి దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే కొత్త జాబ్ కార్డ్ మంజూరు చేయాలనీ ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ , అచ్చంపేట నాగర్ కర్నూల్ కల్వకుర్తి ఎమ్మెల్యేలు, జిల్లా పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేష్, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి



పెద్దకొత్తపల్లి : మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయంలో గురు వారం తెలంగాణ సాయుధ పోరాట వీర నారి చాకలి ఐలమ్మ ఆమె చిత్రపటానికి చిత్ర పటానికి పూలమాలవేసి తహసీల్దార్ జీకే మోహన్, సిబ్బంది ఘన నివా ళులు అర్పించారు.కార్యక్రమంలో డిప్యూటీ రమేష్ నాయక్,ఆర్ఐ వెంకటేష్, తహ సిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొ న్నారు. బస్సు షెల్టర్ దగ్గర సాకలి ఐలమ్మ విగ్రహానికి రజక వృత్తుల సంఘం నాయ కుల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్ర హానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిం చారు. కార్యక్ర మంలో రజక జిల్లా ఉపాధ్య క్షులు ఇంద్ర కంటి బాలస్వామి, చెన్నారం ఈశ్వరయ్య, వెంకటస్వామి, ఇంద్రకంటి శ్రీను,ఈశ్వరయ్య,మల్లికార్జున్ పాల్గొన్నారు.

ఊరుకొండ : ఊరుకొండ మండల పరిధిలోని రాచాలపల్లి గ్రామంలో వీర వనిత చాకలి ఐలమ్మ జయంతిని రాచాల పల్లి రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహి ంచారు. కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు రాములు, చందూరు శ్రీను, హుస్సేన్, అల్లాజి, సుదర్శన్, శ్రీను, రవి, విగ్నేష్, ఆంజనేయులు, నిరంజన్, ఇరటి, రాములు, సతీష్, తదితరులు ఉన్నారు.

విధుల పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదు

- జోగులాంబ గద్వాల జోన్ డీఐజీ ఎల్ ఎస్ చౌహాన్

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి నాగర్ కర్నూల్ రూరల్

: నాగర్ కర్నూల్ జిల్లాలోని పెద్దకొత్తపల్లి, కొల్లాపూర్ పోలీస్ స్టేషన్లను, జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో అన్ని విభాగాల రికార్డులను జోగులాంబ గద్వాల జోన్ డీఐజీ ఎల్ ఎస్ చౌహాన్ గురువారం తనిఖీ చేసి పరిశీలించారు.కార్యక్రమంలో జిల్లా ఎస్పీ,పర్సనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్, టీపీ భరత్, ఇతర నాగర్ కర్నూల్ సబ్ డివిజన్ కు సంబంధించిన సీఐలు, ఎస్ఐలు డి.ఎస్.పి శ్రీనివాస్ యాదవ్, సీఐ మహేష్, ఎస్సై సతీష్, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పర్వతాపూర్ మైసమ్మ దేవాలయం పాలకవర్గం ఏకగ్రీవ ఎంపిక

నవాబ్‌పేట: నవాబుపేట మండల పరిధిలోని మహి మాన్విత పర్వతాపూర్ మైసమ్మ దేవాలయం పాలకవర్గం ఎంపిక ఏకగ్రీ వంగా జరిగింది. చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మండల పరిధి లోని కాకర్ల పహాడ్ గ్రామ వాస్తవ్యుడు, దేవాలయ పాలకవర్గం మాజీ చైర్మన్ తిప్పిరెడ్డి జగన్మోహన్ రెడ్డి మరోసారి ఏకగ్రీవంగా. ఎంపికయ్యారు. గతంలో చైర్మన్ గా కొనసాగిన సమయంలో ఆలయ ఆర్థిక లావాదేవీల విషయంలో నిక్కచ్చిగా వ్యవహరించిన జగన్మోహన్ రెడ్డి ఆర్థిక లావాదేవీల విషయంలో విచారణ జరపాలని పట్టుపట్టగా అప్పట్లో అధికారులు ప్రజాప్రతినిధులు ఆయన డిమాండ్‌ను పెద్దగా పట్టించు కోకపోవడంతో విసిగిపోయి తన పదవికి, అప్పట్లో తాను కొన సాగిన టిఆర్ఎస్ పార్టీకి మధ్యంతరంగా రాజీనామా చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరి అనాటి నుండి ఈనాటి వరకు కూడా అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డిసిసి మాజీ అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి లకు చేదోడు వాదోడుగా ఉంటూ గత సంవత్సరం డిసెంబర్ నెలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అనిరు దొరెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందడానికి అవిశ్రాంతంగా కృషి చేశారు. ఆయన పార్టీకి చేసిన సేవలను తన గెలుపు చేసిన కృషిని పరిగణలోకి తీసుకున్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చిరకాల వాంఛ తీరకుండా మధ్యంతరంగా పదవిని త్యజించిన జగన్మోహన్ రెడ్డిని మళ్లీ చైర్మన్ గా నియమించి గురువారం తనను కలిసిన జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

దూల్యా నాయక్ సేవలు మరువలేనివి

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

జొన్నలబోడ మాజీ సర్పంచ్ దూల్యా నాయక్ సేవలు మర్వాలేనివాని, ఆయన మరణం పార్టీకి తీరనిలోటని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం జొన్నల బొగుడ గ్రామంలో మొదటి సంవత్సరీకం సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మాజీ సర్పంచ్ దూలియా నాయక్ ఎస్టీ కుటుంబంలో పుట్టిన ఆయన అన్నదమ్ములు పెద్దపెద్ద హోదాలలో ఉన్న ధూల్యా నాయక్ మాత్రం ప్రజాసేవలకే ప్రజాసేవ చేస్తూ తుది శ్వాస విడిచాడని,ఇంతటి మహోన్నత వ్యక్తిని బాధాకరమైన విషయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోమండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గణేష్ రావు, కొత్తపేట సింగిల్ విండో అధ్యక్షులుకట్ట రాజేందర్ గౌడ్, పెద్దకొత్తపల్లి మాజీ సర్పంచ్ జక్కుల నరసింహ, రమేష్ రెడ్డి,వసంతం,సురేష్, తురకరాజు, లింగస్వామి, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా పూరి అనిల్

వెల్దండ : దసరా శరన్నవరాత్రి ఉత్సవ్ కమిటీ అధ్యక్షుడిగా పూరి అనిల్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గురువారం వెల్దండ మండల కేంద్రంలోని బుదార్ పేట ఆంజనేయ స్వామి దేవాలయంలో మండల ఆర్యవైశ్య సంఘం సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ సమక్షంలో నూతన ఉత్సవ కమిటీని ఎన్ను కున్నారు. ప్రధాన కార్యదర్శి రాజు , కోశా ధికారి పాలాది సంతోష్ లను ఎన్నుకున్నారు. కార్యక్ర మంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామ కృష్ణ, మండల సంఘం అధ్యక్షులు ఆంజనేయులు పూరి వజ్ర లింగం, మిరియాల రాజయ్య పూరి రమేష్, శివ ప్రసాద్,జూలూరి కుమారస్వామి, ఉప్పు శ్రీనివాస్, జూలూరు కిరణ్, జూలూరి సైదులు, బికుమండ్ల శ్రీనివాస్, ఉప్పల సంతోష్ , పాండు, యాదయ్య పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి..

ఊరుకొండ: మండల కేంద్రానికి సంబంధించిన లింగేశ్వర శివశంకర్(36) గత సంవత్సరం ఆగస్టులో ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందు గురువారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామంలో అందరితో కలుపుగోలుగా ఉండి అందరిలో కలిసిపోయే మానసత్వం కలిగిన శివ శంకర్ మన మధ్యలో లేకపోవడం ఎంతో బాధ కలిగిస్తుందని అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్నేహితులు ఆవేదన వ్యక్తం చేశారు. అతని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. శివ శంకర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

తాగి వాహనాలు నడిపితే జరిమానా

నవాబ్‌పేట : తాగి వాహనాలు నడిపితే భారీ జరిమానా విధిస్తామని ఎస్సై విక్రమ్ తెలిపారు.వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరుగు తున్నాయని అని విలువైన ప్రాణాలు కోల్పోయి కుటుంబంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంటుందని అని భద్రంగా ఇంటికి చేరు కోవాలని కుటుంబ సభ్యులు ఎదురు చూస్తుం టారని వాహన దారులకు గుర్తు చేశారు. వాహనాలకు ఇన్సూరెన్స్, ట్యాక్స్ డ్రైవర్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి అని సూచించారు. మైనర్ లకు వాహనాలు ఇవ్వవద్దని లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేసే వారి యజమానికి జరిమానాలు విధిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మండల విద్యాధికారికి సన్మానం

నవాబ్ పేట: మండల విద్యాధికారిగా పదోన్నతి పొందిన నవాబుపేట్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగ్యానాయక్ ను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,పీఏసీఎస్ చైర్మన్ మాడెమోని నర్సింహులు ఆధ్వర్యంలో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో నవాబు పేట మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్, మాజీ కో-ఆప్షన్ తాహెర్,నాయకులు మెండే అంజయ్య, మ్యాదరి రవీందర్, మాజీ వార్డ్ సభ్యులు ఎండీ. ఫైజ్,మాడెమోని రాజు,బద్రి,రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పండ్ల పంపిణీ

తిమ్మాజిపేట : మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతరెడ్డి జయంతి సందర్భంగా గురువారం నాయకులు పనులను పంపిణీ చేశారు. మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా పాఠశాలలో మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్, మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, నాయకులు వేణుగోపాల్ గౌడ్ ,స్వామి, కొత్త వెంకటేష్, మోహనచారి సురేందర్ రెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎల్ హెచ్ పిఎస్ మండల నూతన కమిటీ ఎన్నిక

నవాబ్‌పేట : నవాబుపేట మండల కేంద్రంలోని గిరిజన భవన్ లో లంబాడ హక్కుల పోరాట సమితి మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల అధ్యక్షులుగా మూడావత్ సంతోష్ నాయక్, గౌరవ అధ్యక్షులుగా కాట్రావత్ శంకర్ నాయక్, కార్యనిర్వాహక అధ్యక్షులుగా చందు నాయక్, అసోసియేషన్ అధ్యక్షులుగా అంబదాస్ నాయక్, ఉప అధ్యక్షులుగా రామ్ చందర్ నాయక్, సంతోష్ నాయక్,సేవియా నాయక్, ప్రధాన కార్యదర్శిగా విస్లావత్ మంగ్య నాయక్, కార్యదర్శు లుగా గోవిందు నాయక్, వినోద్ కుమార్ నాయక్, సహాయ కార్యదర్శులుగా కేతావత్ సక్రియ నాయక్, చందర్ నాయక్, కోశాధికారిగా వెంకటేష్ నాయక్, మహిళా అధ్యక్షురాలుగా జ్యోతి నాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్, గౌరవ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్‌లు తెలిపారు.